ప్రజాశక్తి

మంగళవారం 27 ఫిబ్రవరి 2024   8 పేజీలు

గుంటూరు

పల్నాడు

శ్రీదేవి, గిరిధర్‌పై అనర్హత వేటు!

- ఒకపార్టీ తరుపున గెలిచి మరో పార్టీకి మారినందుకు చర్య
- శాసనసభ స్పీకర్ సంచలన నిర్ణయం

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు అనర్హత వేటుకు గురయ్యారు. గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిపై పార్టీ ఫిరాయింపుల చట్టం ప్రకారం చర్య తీసుకుంటూ స్పీకర్ తమ్మినేని సీతారాం సోమవారం నిర్ణయం తీసుకున్నారు. ఒక పార్టీ తరుపున ఎన్నికై మరో పార్టీలో చేరడంపై పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ద్వారా ఈ నిర్ణయం తీసుకున్నారు. శాసనసభకు తొలిసారిగా ఎన్నికైన వీరు పూర్తిస్థాయిలో పదవి నిర్వహించకుండానే చివరి మూడునెలల కాలంలో అనర్హతకు గురయ్యారు.

2019 ఎన్నికల్లో టిడిపి నుంచి గెలిచిన మద్దాలి గిరిధర్ 2020లో వైసిపిలో అధికారికంగానే వైసిపిలో చేరారు. ప్రత్యక్షంగా పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటున్నారు. ఈ అంశంపై స్పీకర్‌కు టిడిపి ఫిర్యాదు చేసింది. దాదాపు మూడున్నరేళ్లపాటు పిటీషన్‌ను పెండింగ్‌లో పెట్టిన స్పీకర్ ఇటీవల విచారణ చేపట్టారు. టిడిపి అనర్హత వేటు వేయాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేసిందే తప్ప పార్టీ నుంచి బహిష్కరించలేదని, అందువల్ల మద్దాలి గిరిధర్‌కు అనర్హత వేటు వర్తిస్తుందని సీనియర్ ఎమ్మెల్సీ ఒకరు తెలిపారు. దీంతో పదవీ కాలం ముగియడానికి మూడునెలల ముందుగానే మద్దాలి గిరి అనర్హత వేటుకు గురయ్యారు. తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి గతేడాది మార్చిలో ఎమ్మెల్యేల కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి కాకుండా టిడిపి అభ్యర్థికి ఓటు వేశారని అభియోగాన్ని ఎదుర్కొన్నారు. పార్టీ ఫిరాయింపుల చట్టం ద్వారా శ్రీదేవిపై చర్యలు తీసుకోవాలని వైసిపి స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు గతేడాదిగా పలుమార్లు విచారణ చేపట్టిన స్పీకర్ చివరకు ఆమెపై అనర్హత వేటు వేస్తూ నిర్ణయం తీసుకున్నారు.

గిరిధర్ ఇప్పటికే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం దక్కకపోవడంతో ఆయన రాజకీయాల్లో నిర్వహించాల్సిన పాత్రపై వేచిచూసే ధోరణిలో ఉన్నారు. ఉండవల్లి శ్రీదేవి వచ్చే ఎన్నికల్లో టిడిపి నుంచి ఏదోఒక నియోజకవర్గం నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. అవకాశం ఇస్తే బాపట్ల లోక్‌సభకు పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నారు. ఈ మేరకు టిడిపి అగ్రనేతలను కలిసి చర్చించారు. ఈ నేపథ్యంలో అనర్హత వేటు ఆమెకు ప్రతిబంధకంగా మారుతుందా? అనేది చర్చనీయా ంశంగా మారింది. అయితే ఆమెను వైసిపినుంచి బహిష్కరి ంచడం వల్ల అనర్హత వేటు వర్తించదని టిడిపి వర్గాలు అంటు న్నాయి. అందువల్ల ఆమె హైకోర్టులో ఛాలెంజ్ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పార్టీ నిర్ణయాన్ని దిక్కరించి టిడిపి అభ్యర్థికి ఓటు వేయడంతో శ్రీదేవితోపాటు నెల్లూరు జిల్లాకు చెందిన మరో ముగ్గురు వైసిపి ఎమ్మెల్యేలపై బహిష్కరణ వేటు పడిన విషయం తెలిసిందే.

త్వరలో టిడిపిలో చేరతా : ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

పేజీ 5

తెనాలిలో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య

దావోస్ ఒప్పందాలు వద్దు...

తెనాలి, నరసరావుపేటలో రైతు, కార్మిక, ప్రజా సంఘాల నిరసన ప్రదర్శనలు

ప్రజాశక్తి - తెనాలి, నరసరావుపేట

రైతులకు, కార్మికులకు నష్టం చేకూర్చే ప్రపంచ వాణిజ్య సంస్థతో ఒప్పందాలను వ్యతిరేకించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో క్విట్ డబ్ల్యూటీవో డే పేరుతో గుంటూరు జిల్లా తెనాలి, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలో సోమవారం నిరసర ప్రదర్శన నిర్వహించారు. తెనాలిలో వి.కృష్ణయ్య, నరసరావుపేటలో కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ మాట్లాడారు. రైతులకు అందించే సబ్సిడీ చాలటం లేదని, రైతులు ఇప్పటికే నష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతుంటే వారికి అందించే ఏడురకాల సబ్సిడీలు ఎత్తివేతకు కుట్ర జరుగుతోందని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను అమలు చేయకపోవడం రైతులకు శాపంగా మారిందని, పదేళ్లగా దాదాపు నాలుగున్నర లక్షల మంది రైతులు దేశవ్యాప్తంగా ఆత్మహత్యలకు పాల్పడ్డారన తెలిపారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంట దిగుబడికయ్యే ఖర్చుకు 50శాతం అదనంగా జోడించి మద్దతు ధర కల్పించాల్సి ఉందన్నారు. కేరళ రాష్ట్రంలో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలవుతున్నాయని, క్వింటాళ్ ధాన్యానికి రూ.2970 మద్దతు

2లో

నరసరావుపేటలో నిరసన ప్రదర్శన చేస్తున్న రైతు, కార్మిక సంఘాలు

నేటి నుండి టెట్

హాజరు కానున్న 17,258 మంది

ప్రజాశక్తి-గుంటూరు

టీచర్ ఎలిజిబులిటీ టెస్ట్-2024 (టెట్) నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. నేటి నుండి మార్చి 6వ తేదీ వరకూ ఈ పరీక్షలు జరుగుతాయి. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాల్లో, 17258 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. అభ్యర్థులకు ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు డిఇఒ పి.శైలజ తెలిపారు. 9618454467, 9573382616, 9951394109 నంబర్లలో సంప్రదించాలన్నారు. పేరేచర్లలోని యూనివర్సల్ కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, వట్టిచెరుకూరు మండలం, 5వ మైలు కొర్నెపాడు వద్ద ప్రియదర్శినీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్, చల్లావారిపాలెంలో బాలాజీ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో, చల్లావారిపాలెంలోని శ్రీమేధా టవర్స్‌లో ఐయాన్ డిజిటల్ జోన్, పుల్లడిగుంటలోని మలినేని లక్ష్మయ్య ఉమెన్స్ ఇంజినీరింగ్ కాలేజి, ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కాలేజి, పుల్లడిగుంటలోని మలినేని పెరుమాళు ఎడ్యుకేషనల్ సొసైటీస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్, నేషనల్ హైవేలో, తుమ్మలపాలెం వద్ద గల మిట్టపల్లి కాలేజి ఆఫ్ ఇంజినీరింగ్‌లో పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు.

సార్వత్రిక మానవత్వాన్ని చూపాలి

- ఆస్ట్రేలియాలోని ఫ్లిన్డర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ జిలియన్ డూలె
- బహుళ సాంస్కృతిక సమ్మిళిత సమాజం అవసరం
- యూఎస్‌లోని లిఈస్ట్ కరోలినా యూనివర్సిటీ ప్రొఫెసర్ సియో డయల్ ఫ్రాంక్ హెచ్. డీనా - వర్సిటీలో మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

ప్రజాశక్తి - ఏఎన్‌యు

ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు పెంపొందించుకునేలా సార్వత్రిక మానవత్వాన్ని చూపాలని ఆస్ట్రేలియాలోని ఫ్లిన్ డర్స్ యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్. జిలియన్ డూలే అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో యూజీసీ సహకారంతో 'మార్జినాలిటీ మల్టీకల్చరల్ లెటర్ నేటివ్ ఆస్ట్రేలియా అండ్ ఇండియా' అనే అంశంపై మూడ్రోజుల అంతర్జాతీయ సదస్సు సోమవారం ప్రారంభమైంది. ప్రారంభ సదస్సుకు వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ముఖ్య వక్తలుగా పాల్గొన్న ప్రొఫెసర్ డూలే మాట్లాడుతూ సమాజంలో విద్వేషాలు, మారణకాండలు, జాతి పరంగా అనేక హింసలు జరుగుతూనే ఉన్నాయని, వాటిని నివారించాల్సిన బాధ్యత ప్రతి

2లో

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న అతిథులు

మాట్లాడుతున్న డిఆర్ఎం రామకృష్ణ

13 రైల్వే స్టేషన్ల అభివృద్ధికి శంకుస్థాపన

ప్రజాశక్తి - గుంటూరుజిల్లా ప్రతినిధి : గుంటూరు డివిజన్ పరిధిలో 13 రైల్వేస్టేషన్‌ల అభివృద్ధికి శంకుస్థాపన, మరో 10 ఆర్‌యూబిల ప్రారంభోత్సవం సోమవారం జరిగింది. అమృత్‌భారత్ స్టేషన్ పథకం కింద రైల్వే స్టేషన్ల అభివృద్ధితో పాటు 10 ప్రాంతాల్లో నిర్మించిన ఆర్‌యూబిలను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆన్‌లైన్ ద్వారా జాతికి అంకితం చేశారు. రూ.221.42 కోట్లతో గుంటూరు, మంగళగిరి, నంద్యాల, గిద్దలూరు, కంభం, మార్కాపురం నర్సరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి, నడికుడి, మాచర్ల, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లను ఆధునీకీకరణకు శ్రీకారం చుట్టారు. ప్రకాశం జిల్లా కురిచేడు, పల్నాడు జిల్లా వినుకొండ, దాచేపల్లి, మనుమాక, గుంటూరు జిల్లా వేములూరిపాడు, కొప్పురావూరు, కంతేరు, తెలంగాణలోని నార్కెట్‌పల్లి, భదరం, కీసరాజుపల్లి రైల్వే గేట్ల స్థానంలో రూ.36.28 కోట్లతో నిర్మించిన ఆర్‌యూబిలను ఆన్‌లైన్ ద్వారా ప్రారంభించారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, డివిజన్ రైల్వే మేనేజర్ ఎం.రామకృష్ణ, జెడ్‌ఆర్‌యూసిసి మెంబరు ఎ.వరప్రసాద్, ఎడిఆర్‌ఎంలు ఆర్.శ్రీనివాస్, కె.సైమన్, సీనియర్ డిసిఎం ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.

అర్జీ రాస్తే రూ.100!

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సాధారణంగా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అధిక సంఖ్యలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన చిన్న, సన్న కారు రైతులు, కూలీలు, ఏ ఆధారమూ లేక పింఛను కోసం దరఖాస్తు చేసుకునే వారు వస్తుంటారు. జిల్లాలోని కనీసం ఒక 50 కిలోమీటర్ల దూరం నుండి నరసరావుపేటకు రావాలంటే రాను పోను బస్ ఛార్జీలు, పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్ నుండి కలెక్టరేట్‌కు ఆటో చార్జీలు, అల్పాహారం తదితరాలు కలిపితే ఖర్చు ఎక్కువగానే ఉంటుంది. వీటిని సమకూర్చుకోవడానికే అర్జిదార్లు నానా అవస్థలు పడి ఇక్కడికి వస్తుంటారు. అయితే వీరి వద్ద కూడా డబ్బులు గుంజడానికి కొందరు అర్జీలు రాసే అవతారం ఎత్తుతున్నారు. ఒక్కో అర్జీకి రూ.100 వరకు వసూలు చేస్తున్నారని అర్జీదారులు వాపోతున్నారు. రూపాయి తెల్ల కాగితంపై 10 లైన్ల అర్జీ రాయడానికి అంత మొత్తం తీసుకోవడం దారుణమని అంటున్నారు. అర్జీలు రాసుకోలేని తమ అసక్తతను సొమ్ము చేసుకోవద్దని అంటున్నారు. ఇదిలా ఉండగా ప్రజలకు అర్జీలు రాసేందుకు జిల్లా యాంత్రాంగం ఒకరిద్దర్ని పెడుతున్నా వారు చొరవగా పని చేయడం లేదని, అసలు వారు అక్కడుండి అర్జీలు రాస్తున్నారనే విషయమూ ఫిర్యాదుదార్లకు తెలియడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

కోటప్పకొండపై ఎస్పీ పరిశీలన

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

మహాశివరాత్రి సందర్భంగా 8న కోటప్పకొండ లో జరిగే తిరునాళ్లకు విజయవంతానికి ఇతర శాఖలతో కలిసి సమన్వయంగా పని చేయాలని అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు సోమవారం ఆయన కోటప్పకొండలో పర్యటించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారులతో మాట్లాడారు. తిరునాళ్ల ఏర్పాట్లు, వాహన రాకపోకలు, వాహనాల పార్కింగ్, భక్తుల కోసం క్యూ లైన్ల ఏర్పాటు, ప్రభలు నిలుపు ప్రదేశాలు ఎంపిక తదితర అంశాలపై ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. రోడ్లు మరియు భవనాల శాఖ వారి సమన్వయంతో ఎక్కడైనా రోడ్లు వెడల్పు చేయించడం, రోడ్డు మార్గాలలో అవాంతరాలు వుంటే తొలగించాలన్నారు. చిన్న చిన్న బ్రిడ్జిలు, కల్వర్టులను బాగు చేయించాలన్నారు. ఆలయం చుట్టూ ఫెన్సింగ్ వేయించాలని సూచించారు. ఎఆర్ అదనపు ఎస్పీ రామచంద్రరాజు, నరసరావుపేట డీఎస్పీ విఎస్ఎన్ వర్మ, ఎస్బి సీఐలు ప్రభాకర్, బాలనాగిరెడ్డి, నరసరావుపేట రూరల్ సీఐ మల్లికార్జునరావు, ఎస్సై రోశయ్య పాల్గొన్నారు.

తూములూరులో యువకుడి హత్య

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని తూములూరుకు చెందిన నాలాది సాంబశివరావు (35) ఆదివారం అర్ధరాత్రి దావులూరు అడ్డరోడ్డు వద్ద హత్యకు గురైన విషయం సోమవారం వెలుగు చూసింది. ఘటనా స్థలిని డీఎస్పీ రమేష్, సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ ఆర్.రవీంద్రరెడ్డి సోమవారం పరిశీలించారు. క్లూస్‌టీంను పిలిపించి వివరాలు సేకరించారు. ఇదిలా ఉండగా హత్యపై దళిత సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేశారు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మరో మహిళా కూలీకి పాముకాటు

ప్రజాశక్తి - మాచర్ల

మండంలోని అచ్చమ్మకుంట తండాకు చెందిన వ్యవసాయ కూలీ రమావత్ రంగీబాయి సోమవారం పొలంలో మిరపకాయలు కోసేందుకు వెళ్లి పాముకాటు గురయ్యారు. ఊరికి సుమారు కిలోమీటర్ దూరంలో ఉన్న పొలంలో పాముకాటుకు గురవ్వగా అక్కడినుంచి తోటి కూలీలు ఆమె తలపై రాయి పెట్టి ఇంటి వరకు నడిపించుకుని వచ్చారు. తలపై రాయేందుకు పెట్టారని బంధువులను అడగ్గా విషం, తలకెక్కకుండా ఉండేందుకు అలా చేశామన్నారు. ఐదున్నర సమయంలో పాముకాటుకు గురైతే ఎనిమిది గంటలకు ఆసుపత్రికి రావడం ఏంటని, ఇప్పటివరకు ఆసుపత్రికి ఎందుకు తీసుకురాలేదని అడగగా, పాము మంత్రం వేసే వారి దగ్గరికి వెళ్లామని, మంత్రం వేయించినా కాని, తగ్గకపోగా కాలువాసి విపరీతమైన నొప్పి వస్తున్నడంతో ఆసుపత్రికి తీసుకువచ్చినట్లు తెలిపారు. రంగి బాయ్‌ని పరిశీలించిన డాక్టర్ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం నరసరావుపేటకు పంపించారు.

మాచర్ల నియోజకవర్గంలో ఎక్కువ అటవీ ప్రాంతం ఉండడం, అటవీ ప్రాంతాన్ని అనుకొని వ్యవసాయ భూములు ఉండడంతో, తరచూ పాముకాట్లకి గురవుతున్నారు. వీరిలో కొందరు మరణిస్తున్నారు. కొద్దిరోజుల క్రితమే వెల్దుర్తి మండలం మొరుసపెంట తండాలో నల్గొండ ప్రాంతం నుండి మిరప కోతలకు వచ్చిన వలస కూలీ మహిళ పాము కరిచి మృతి చెందారు. పొలంలో మిరపకాయలు కోస్తుండగా చెట్ల మధ్యలో ఉన్న పాము కాటు వేయడం అక్కడనుండి మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చే లోపే మహిళ చనిపోయారు. పాముకాటుకు గురైన వారిని వెంటనే ఆసుపత్రికి చేర్చాలన్న విషయంపై అధికారులు గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. మాచర్ల ప్రభుత్వాస్పత్రికి అచ్చమ్మకుంట గ్రామానికి 20 కిలోమీటర్ల పైగా దూరం ఉండడం, రహదారి బాగుండకపోవడం కూడా కొంత ఆలస్యానికి కారణమని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాహ్మణుల అభ్యున్నతికి వైసిపి అండ

ప్రజాశక్తి - మాచర్ల : అన్ని సామాజిక తరగతులతోపాటు బ్రహ్మణులకు వైసిపి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక సాగర్ రహదారిలో మీనాక్షి సుందరేశ్వర కళ్యాణమండపాన్ని సోమవారం ఉదయం వైసిపి నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, బాపట్ల ఎమ్మెల్యే కోన రఘుపతితో సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ మార్చి 3న మేదరమెట్లలో జరిగే సిద్ధం సభ చరిత్రలో నిలిచిపోతుందన్నారు. ఇదిలా ఉండగా కొర్రపాటి మల్లికార్జునయాదవ్‌తో పాటు మరో 15 కుటుంబాలు టిడిపిని వీడి వైసిపిలో చేరాయి. వీరిని ఎమ్మెల్యే రామక్రిష్ణారెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమాల్లో పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, ఎం.శ్రీనివాసశర్మ, కె.సాయిమార్కొండారెడ్డి, కె.కోటయ్య, ఎన్.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

రవికుమార్‌కు మరో అవార్డు

ప్రజాశక్తి-సత్తెనపల్లి : పట్టణానికి చెందిన ప్రముఖ రంగస్థలం నటులు బెజగం రవికుమార్ ఎల్‌సిఇఎస్, వివేకానంద విద్యా విహార్ వారి స్టార్ ఎక్సలెన్సీ అవార్డు, అశ్విన్ అవార్డును అందుకున్నారు. ప్రకాశం జిల్లా ఒంగోలు సమీపంలో కరవది గ్రామంలోని వేణు గోపాల స్వామి దేవస్థానం ప్రాంగణంలో లిటిల్ ఛాంప్స్ అకాడమీ, వివేకానంద విద్యావిహార్ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ రంగాల ప్రముఖులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. రవికుమార్‌కు 'పౌరాణిక నట కళా రంజక' జాతీయ పురస్కారం, 'అశ్వం' విశేష జ్ఞాపికను జాతీయ మానవ హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు యస్ శేఖర్, అధ్యక్షులు బి.నాగరాజు, విద్యావేత్త కొలకలూరి రవిబాబు, వివేకానంద విద్యా విహార్ కరెస్పాండంట్ రఘు ప్రదీప్, లిటిల్ ఛాంప్స్ అకాడమీ కార్యదర్శి కె.బుచ్చేశ్వరరావు ప్రదానం చేశారు.

మోసాల నియంత్రణకు ఆర్థిక అక్షరాస్యత

ప్రజాశక్తి-ఈపూరు : ఆర్థిక మోసాల నియంత్రణకు ఆర్థిక అక్షరాస్యత కేంద్రం దోహదపడుతుందని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ పులి రమేష్ అన్నారు. ఆర్బీఐ ఆర్థిక సహకారంతో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో మండల కేంద్రంలో ఈపూరులో ఏర్పాటు చేసిన ఆర్థిక అక్షరాస్యత కేంద్రంను మేనేజర్ రమేష్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజలు ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు, ఆన్లైన్ రుణాలు, గొలుసుకట్టు కంపెనీలు, సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడి మోసపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఈ కేంద్రంలో వివరిస్తారన్నారు. సిజిజిబి బ్యాంక్ మేనేజర్ రాజేష్ మాట్లాడుతూ ప్రజలు డబ్బులను అధికత బ్యాంకులలో దాచుకోవాలని, ప్రజలు నగదు రహిత లావాదేవీల వైపు మొగ్గుచూపాలని చెప్పారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ సీసీలు సుబ్బారావు, హనుమంతరావు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

బాలికల హాస్టల్లో డైనింగ్ హాల్, గదులు ప్రారంభం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెద్ద తురకపాలెంలో ఏపీ గిరిజన బాలికల వసతిగృహంలో రూ.9.51 లక్షలతో పూర్తి చేసిన అభివృద్ధి పనులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి సోమవారం ప్రారంభించారు. అడ్మిన్ స్టేవ్ క్లబ్ 13 గదులు, రెండు డార్మెటరీలు, కిచెన్, డైనింగ్ హాల్, మీటింగ్ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం అడ్మినిస్ట్రేటివ్ క్లబ్ సముదాయంలో నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ 10 తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని, అందరూ ఉన్నత చదువులు చదివి జీవితంలో బాగా రాణించాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన

కల్పనకు గ్రామస్తులు కూడా ముందుకు రావాలన్నారు. తొలుత విద్యార్థుల నృత్య ప్రదర్శనలు, యోగా ప్రదర్శన, ఒక నిమిషంలో 100 సైంటిస్టుల పేర్లు చదివిన విద్యార్థిని, థీంసా నృత్య ప్రదర్శన ఆకట్టుకున్నాయి. జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, డి.టి.డబ్ల్యూ.ఓ వరలక్ష్మి, గిరిజన సంక్షేమ శాఖ సహాయ కార్యదర్శి, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దావోస్ ఒప్పందాలు వద్దు...

(మొదటి పేజీ తరువాయి)

ధర ప్రకటించి కొనుగోలు చేసిందని గుర్తు చేశారు. కార్పొరేట్లు 77 మందికి రూ.14.50 లక్షల కోట్లు రుణాలను రద్దుచేసి, రూ.12.50 లక్షల కోట్లు టాక్సులు మినహాయింపు నిచ్చిన కేంద్ర ప్రభుత్వం రైతులకు కేవలం రూ.4.5 లక్షల కోట్ల రుణాలను మాఫీ చేయడానికి చేతులు రావడం లేదని దుయ్యబట్టారు. బడ్జెట్లో రూ. 3500 కోట్లు ధరల స్థిరీకరణ నిధిని కేటాయించిన ప్రభుత్వం రైతుకు పరిహారంగా చెల్లించేందుకు ముందుకు రావడం లేదన్నారు. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ మంత్రిని కలిసి ఇదే విషయాన్ని ప్రస్తావించగా కేంద్రం నుంచి వాటిని చెల్లించడంపై అంక్షలున్నాయని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచ వాణిజ్య సంస్థతో ఒప్పందాలతో రైతులు, కార్మికులు, సామాన్య ప్రజానీకానికి ఏ మాత్రం మేలు జరగదన్నారు. డబ్ల్యూటీవో తో ఒప్పందాలను రైతాంగం వ్యతిరేకించాలన్నారు. ప్రజల కోసం, దేశం కోసం ఇలాంటి అంశాలపై నిరసనలు వ్యక్తం చేయాలని పిలుపునిచ్చారు. దశలవారీ ఆందోళనకు ప్రణాళికబద్ధంగా రైతాంగం సిద్ధం కావాలన్నారు. దావోస్ ఒప్పందాలు వద్దని, భారత్ లో రైతుల సబ్సిడీలు యధావిదంగా కొనసాగాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు, మాజీ ఎమ్మెల్యే ముమ్మనేని వెంకట సుబ్బయ్య, రైతు సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు వి.వెంకటరామయ్య, పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.శివసాంబిరెడ్డి, తెలుగు రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కళ్లెం రాజశేఖర్‌రెడ్డి, తెలుగు రైతు నాయకులు ఈదర పూర్ణచంద్, ఎపి రైతు సంఘం తెనాలి అధ్యక్షులు ముద్దన సాంబశివరావు, సిఐటియు నాయకులు కెబి ప్రసాద్, షేక్ హుస్సేన్‌వలి, వై.బ్రహ్మేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు. నరసరావుపేట నిరసనలో కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రైతులను కార్మికులను ఎన్నో విధాలుగా ఇబ్బంది పెట్టాలని చూస్తోందని, ఈ దారుణాన్ని అందరూ వ్యతిరేకించాలని కోరారు. ఈ దేశాన్ని మతతత్వ దేశంగా మార్చాలని మోడీ ప్రయత్నిస్తున్నాడని అన్నారు. రాజ్యాంగానికి తూట్లు పొడుతున్నారని, ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. ఈ విధానాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.గోపాలరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయులు నాయక్, ఉపాధ్యక్షులు గుంటూరు విజయకుమార్, జిల్లా కార్యదర్శి షేక్ సిలార్ మసూద్, పిడిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ, కౌలురైతు సంఘం జిల్లా అధ్యక్షులు కె.రామారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి మారుతి వరప్రసాద్, భారత్ బచావో నాయకులు కోట నాయక్, వి.వెంకట్, యు.రంగయ్య, నల్లపాటి రామారావు, పెద్దిరాజు పాల్గొన్నారు.

సార్వత్రిక మానవత్వాన్ని చూపాలి

(మొదటి పేజీ తరువాయి)

ఒక్కరిపైనా ఉందన్నారు. అమెరికాలోని ఈస్ట్ కరోలైన యూనివర్సిటీ ప్రొఫెసర్ సియోడియల్ ఫ్రాంక్ హెచ్. డీన మాట్లాడుతూ బహుళ సాంస్కృతిక సమ్మిళిత సమాజాన్ని పెంపొందించడానికి సంగీతం, డాన్స్, క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని అన్నారు. మనిషి మనిషిని గౌరవించుకునే అలవాటు ఉందని భవిష్యత్ తరాలు చెప్పుకోవడం కంటే వాటిని మనం నిలుపుకోవడం ముఖ్యమని చెప్పారు. ఉన్నతులు, బలహీన వర్గాల వారిని చేరదీయాలే గాని ఇబ్బందులకు గురి చేయకూడదని అన్నారు. వీసీ మాట్లాడుతూ ప్రపంచంలోనే ప్రతి దేశంలో ఏదో ఒక ప్రాంతంలో అణగారిని వారు అనగదొక్కబడుతూనే ఉన్నారన్నారు. ఇందులో భారతదేశంలోని దళితులు, ఆస్ట్రేలియాలోని అబార్జినల్స్, న్యూజిలాండ్‌లోని మావోరీస్, అమెరికాలోని నల్ల జాతీయులు ఇలా చాలామంది వివక్షకు గురవుతూనే ఉన్నారన్నారు. దీనికి కారణం అతి కొద్ది మంది చేతుల్లో అధికారం ఉండటం, సంపద ఉండటంతో స్థానికులను దూరంగా పెడుతున్నారని చెప్పారు. ఎంత స్థానికత ఉన్నా ఆర్థికపరమైన, అధికారపరమైన అవకాశాలు లేకపోతే వారిని దూరంగానే ఉంచే పరిస్థితిలు నెలకొన్నాయని, దీనిపై విస్తృత అధ్యయనాలు జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. ఢిల్లీ వర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్కే ధావన్ మాట్లాడుతూ ఆస్ట్రేలియన్, ఇండియన్ సంస్కృతులు వారి జీవన విధానాల మధ్య సంక్లిష్టమైన సంబంధాన్ని వివరించారు. తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన ప్రొఫెసర్ ఆర్మ్ స్ట్రాంగ్ మాట్లాడుతూ రెండు దేశాల జీవవైవిధ్యం, సహజ వనరులపై మరింత లోతైన అధ్యయనాలు జరగాలని, ప్రోత్సాహకాలు బలపడాలని సూచించారు. సిఓ2 ఉద్గారాలను తగ్గించడానికి పర్యావరణం, ఓజోన్ క్షీణత ప్రతికూల ప్రభావాలను ఎదుర్కోవడానికి పరస్పర సహకార ప్రయత్నాలను వివరించారు. కలకత్తాలోని యూనివర్సిటీ ఆఫ్ బుర్ద్వాన్ నుంచి వచ్చిన ప్రొఫెసర్ ప్రొఫెసర్ అంగ్షుమాన్ కర్ మాట్లాడుతూ ఆస్ట్రేలియా అధ్యయనాల పరిధిని విస్తృతం చేసేలా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సెంటర్ ఫర్ ఆస్ట్రేలియన్ స్టడీస్ చేస్తున్న పరిశోధనలు అభినందనీయమన్నారు. అనంతరం రెక్టార్ ప్రొఫెసర్ వరప్రసాద్ మూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, ఇంగ్లీష్ విభాగాధిపతి ప్రొఫెసర్ జి.చెన్నారెడ్డి మాట్లాడారు.

స్కూల్ బస్సును ఢీకొట్టిన లారీ

విద్యార్థులకు తృటిలో తప్పిన ప్రమాదం

పాఠశాల యాజమాన్యంపై తల్లిదండ్రులు ఆగ్రహం - పరారీలో లారీ డ్రైవర్

ప్రజాశక్తి- పల్నాడు జిల్లా

వేగంగా వస్తున్న లారీ వేగం అదుపుతప్పి పాఠశాల బస్సును ఢీ కొన్న ఘటన సోమవారం నరసరావుపేట నుండి కోటప్పకొండ వెళ్లే మార్గంలో గుంటూరు కర్నూలు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఘటనలో ఒక విద్యార్థికి స్వల్ప గాయాలయ్యాయి. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి ఒక ప్రయివేటు పాఠశాల బస్సు సాయంత్రం విద్యార్థులను వారి వారి గ్రామాలలో విడిచేందుకు వెళుతున్న క్రమంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన లారీ పాఠశాల బస్సును ఢీ కొట్టింది. అప్రమత్తమైన బస్సు డ్రైవర్ బస్సును ప్రక్కకు మళ్లించడంతో ప్రమాదం స్థాయి తగ్గిందని చెబుతున్నారు. బస్సును ప్రక్కకు మళ్లించే క్రమంలో ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొని బస్సు నిలిచిపోయింది. ఏం జరిగిందో అర్థం కాక స్థానికులు బస్సులో విద్యార్థులు కొన్ని క్షణాల పాటు భయభ్రాంతులకు గురయ్యారు. స్పందించిన స్థానికులు 108 వాహనానికి పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటనలో బాపట్ల జిల్లా సంతమాగులూరు మండలం పట్టాపురం గ్రామానికి చెందిన 7వ తరగతి విద్యార్థి గౌతమ్ వివేక్ తలకు చేతికి స్వల్ప గాయాల య్యాయన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ లారీని ఘటనా స్థలంలో వదిలి పరారయ్యాడు. పాఠశాల బస్సు వెళ్లే మొదటి గ్రామమైన ఎలమంద గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని రోడ్డుపై బైఠాయించి ప్రమాదం జరిగిన తీరు పట్ల యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రులు రోడ్డుపై బైఠాయించడంతో రోడ్డుకు ఇరువైపులా భారీ స్థాయిలో వాహనాలు నిలిచిపోయాయి. ఒక విద్యార్థికి స్వల్ప గాయాలు మినహా ఎటువంటి ప్రమాదం జరకపోవడంతో తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు.

ప్రమాదానికి కారణమైన లారీ

ప్రమాదానికి గురైన స్కూల్ బస్

రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

ఈవియం గోడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు మాసాంత తనిఖీలలో భాగంగా సోమవారం గుంటూరు ఆర్డీవో కార్యాలయం ఆవరణలోని ఇవియంలు భద్రపరిచిన గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి , అడిషనల్ చీఫ్ ఎలక్టోరల్ అధికారి ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్‌తో కలసి తనిఖీ చేశారు. గోడౌన్ షట్టర్లకు వేసిన తాళాల సీళ్ళను పరిశీలించారు. ఇవియంల భద్రత విషయంలో రాజీపడకుండా అవసరమైన అన్ని చర్యలు పకడ్బందీగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, ఆర్డిఓ శ్రేఖర్, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల శంఖారావం పూరించిన శివకుమార్

ప్రజాశక్తి-తెనాలి

ఆంధ్రాప్యారిస్ లో ఎన్నికల వేడి రాజు కుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ఎన్నికల ప్రచారానికి శంఖం పూరించారు. ఆయన సతీమణి, కుమారుడితో కలిసి ఐతానగర్ పేరంటాళ్ళమ్మ గుడిలో తొలుత ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శంఖం ఊది ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సందడి చేశారు. వార్ ఒన్ సైడే అంటూ నినాదాలు చేశారు. పట్టణంలో కొంత దూరం ప్రత్యేక వాహనంలో ఎమ్మెల్యే ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ నిర్వహి ంచారు. అనంతరం కొల్లిపర మండలంలో ప్రచారం ప్రారంభించేందుకు వెళ్ళారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు మద్దాలి శేషాచలం, చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్ అత్తోట నాగవేణి, ఎంపిపి డి.చెన్నకేశవులు, పార్టీ నాయకులు ఎ.కిరణ్‌కుమార్, డి.శ్రీనివాసరావు, మహ్మద్ గౌస్ పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే కుటుంబసభ్యులు, పార్టీ నాయకులు

దావా నోటీసు

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా (ప్రస్తుతం డా॥బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా) ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు

O.S.No.209/2019

Between:

తేతల సత్యన్నారాయణరెడ్డి ...వాది

మరియు

గడదాసు అనిల్ కుమార్ ...ప్రతివాది

గడదాసు అనిల్ కుమార్, S/o.నరేంద్రబాబు, హిందు, వయస్సు 31 సం.రంలు, వ్యాపారం, డోర్‌నెం.9-167, రామాలయం దగ్గర, యర్రబాలెం గ్రామం, మంగళగిరి మండలం, గుంటూరు జిల్లా, మంగళగిరి JCJC.

పై దావా నందు ప్రతివాది అయిన మీ నుండి తనకు రావలసిన ప్రామిశరీ నోటు బాకీ మింజువలె అసలు, వడ్డీ మరియు ఖర్చులుతో సహా మీ నుండి ఇప్పించమని పై శ్రీ కోర్టు వారిని కోరుచూ వాది పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో గాని శ్రీ కోర్టు వారు దావా నోటీసులు ఎన్నిమార్లు మీకు పంపించినప్పటికినీ మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచుండుటచే శ్రీకోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఈ ప్రకటన ద్వారా సదరు పై దావా వాయిదా తెలియజేయమని ఆర్డరు వేసియున్నారు. కావున పై దావా నందు ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం ది.**04-03-2024**వ తేదీకి పై శ్రీకోర్టు వారి నందు వాయిదావున్నది. అని ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. కావున మీరు సదరు వాయిదా రోజు అయిన ది.**04-03-2024**వ తేదీన ఉదయం 10.30 గం॥ ని॥లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని పై శ్రీకోర్టు వారి యెదుట ఎదుట హాజరై మీకు ఏమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల శ్రీకోర్టు వారికి తెలియజేసుకొనవలసినదిగా తెలియజేయడమైనది. లేకున్నచో మీ పరోక్షమున శ్రీకోర్టు వారు తీర్మా నింతురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

ఆలమూరు **మేడపాటి రవి షణ్ముఖరెడ్డి**

ది.26-02-2024 **గొలుగూరి బుల్లిరెడ్డి**

అడ్వకేట్స్, అనపర్తి.

మంగళగిరి రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి రైల్వే స్టేషన్ రాజధానికి దీటుగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. దేశవ్యాప్తంగా రైల్వేస్టేషన్లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు ప్రధాని నరేంద్ర మోడీ రూ.41 వేల కోట్ల తో జరుగుతున్న పనులకు సోమవారం వర్చువల్‌గా ప్రారంభించారు. మంగళగిరి స్టేషన్ పెరుగుతున్న రైలు వినియోగదారులకు అవసరాలను బట్టి అమృత పథకంలో చేర్చి రూ.13 కోట్ల 60 లక్షల తో మంగళగిరి రైల్వే స్టేషన్ ఆవరణలో జరుగుతున్న పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 34 రైల్వేస్టేషన్లో 613 కోట్ల 30 లక్షల రూపాయలతో అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. మంగళగిరి రైల్వే స్టేషన్‌కు 13 కోట్ల 60 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేశారని, ఇంకా నిధులు ఎక్కువగా మంజూరు చేసి మంగళగిరి ప్రాంతం రాజధాని కావడంతో మంగళగిరి రైల్వే స్టేషన్‌కు ప్రాధాన్యత పెరిగిందని అన్నారు. అందుకు తగ్గట్టుగా అభివృద్ధి పనులు జరగాలని అన్నారు. వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గంజి చిరంజీవి మాట్లాడుతూ మంగళగిరి ప్రాంతాల్లోనే ఎక్కువ రాష్ట్ర కార్యాలయాలు ఉన్నాయని అన్నారు. వీలైనంతవరకు అన్ని రైళ్లను మంగళగిరి రైల్వేస్టేషన్లో నిలపడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మంగళగిరి మున్సిపల్ హైస్కూల్లో వివిధ రకాల పోటీలను విద్యార్థిని విద్యార్థులకు నిర్వహించారు. విజేతలకు బహుమతులను, సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఏ డి ఎం జగన్ మోహన్, ఓబీసీ గుంటూరు జిల్లా అధ్యక్షులు పి రామకష్ణ, స్టేషన్ కేర్ కమిటీ సభ్యులు అందే శివశంకరరావు, పి ప్రసాద్, కే భాను కిషోర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం, అమరావతి

అమరావతి మండలం, పల్నాడు జిల్లా, ఏపీ

29-2-2024వ తేదీన జరగవలసిన అమరావతి గ్రామపంచాయతీ షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటలు అనివార్య కారణముల వలన వాయిదా పడినది. తదుపరి ది.2-3-2024వ తేదీన శనివారం మరల వేలం పాటలు జరుపబడును.

సం/-పి.యస్ నాగరాజు, పంచాయితీ కార్యదర్శి (I/C)

అమరావతి గ్రామము & మండలం.

సెల్: 9848073113

పెదనందిపాడు ఎస్ఐగా టి.రాజకుమార్

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్

ఎన్నికల విధులలో జరిగిన బదిలీలలో భాగంగా పెదనందిపాడు ఎస్ఐగా టి రాజకుమార్ సోమవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. రాజకుమార్ ప్రకాశం జిల్లా నుండి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ ఎస్ఐగా పనిచేసిన అబ్దుల్ రెహమాన్ బదిలీపై ప్రకాశం జిల్లా మార్కాపురానికి వెళ్లారు. ఈ సందర్భంగా రాజకుమార్ మాట్లాడుతు ఎన్నికల సజావుగా జరగడానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురు ఎస్ఐకు అభినందనలు తెలిపారు.

రైలు కింద పడి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన సత్తెనపల్లి రైల్వేస్టేషన్ పరిధిలోని భీమవరం రైల్వే క్రాసింగ్ గేటు సమీపంలో ఆదివారం రాత్రి జరిగింది. సత్తెనపల్లి 22 వార్డుకు చెందిన ఉప్పాల నాగబాబు (21) తండ్రి కొట్టడంతో మనస్థాపంతో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. స్నహితుల ముందు తండ్రి ఆంజనేయులు కొట్టడంతో అవమానంగా భావించిన నాగబాబు ఇంటినుంచి వెళ్లిపోయి ఆత్మహత్య చేసుకున్నాడు. రాత్రంతా తల్లిదండ్రులు , స్నేహితులు, బంధువులు బస్టాండ్, గుంటూరు బ్రాంచ్ కెనాల్ తదితర ప్రాంతాల్లో వెతికారు. రైల్వే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సత్తెనపల్లి ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి తల్లి దండ్రులకు సమాచారం అందించారు. తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

ప్రభుత్వ స్థలంపై అక్రమార్కుల కన్ను

కొండపోరంబోకు స్థలం ప్లాట్లుగా విభజన

హెచ్చరిక బోర్డులు తొలగించి అక్రమణ

ప్రజాశక్తి - తాడికొండ : రెవెన్యూ అధికారుల హెచ్చరిక బోర్డులను కూడా ఖాతరుచేయకుండా ప్రభుత్వ స్థలంలో ప్లాట్లు వేసిన సంఘటన తాడికొండ మండలం నిడుముక్కలలో చోటు చేసుకుంది. కొండకు అనుకొని ఉన్నసుమారు. 50 సెంట్ల స్థలాన్ని అక్రమించి స్థలంలో సున్నం పోసి 20 ప్లాట్లుగా స్థలాన్ని విభజించారు. అదేంటని స్థానికులు ప్రశ్నిస్తే అధికారులే పర్మిషన్లు ఇచ్చారంటూ చెప్తున్నారు. అయితే సదరు స్థలాన్ని గ్రామానికి చెందిన కలవకాల్లు వరదయ్య పూర్వకాలం నుంచి సాగు చేసు కొని జీవనం సాగించారు. భూమిని సాగు చేస్తున్న క్రమంలో 1998లో వరదయ్య మరణించటంతో సదరు భూమిలో ఆయన మృతదేహాన్ని పూడ్చిపెట్టిన కుటుంబ సభ్యులు అప్పటి నుంచి ఆ భూమిని సాగు చేస్తున్నారు. అయితే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూమినిలో సమాధిని కూల్చి వేసి భూమిని ఆదీనంలోకి తీసుకున్నారని వరదయ్య కుమారుడు వెంకటేశ్వరరావు గత సంవత్సరం ఆగస్టు నెలలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అయినా అక్రమార్కులు భూమి ని చదును చేసి ప్లాట్లుగా వేసి విక్రయించటానికి సిద్ధం చేస్తున్నారు.

గుర్తు తెలియని యువకుడు హత్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

లాలాపేట స్టేషన్ పరిధిలోని ఏలూరు బజార్ 2వ లైన్‌లో సోమవారం ఒకగుర్తు తెలియని వ్యక్తి దారుణ హత్యకు గురయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం సుమారు 30-35 సంవత్సరముల వయసు కలిగిన ఒక గుర్తుతెలియని వ్యక్తి ఒంటిపై గాయాలు కలిగి ఉండి చనిపోయి ఉన్నాడని అధికారులు గుర్తించారు. 60వ సచివాలయం వార్డు రెవెన్యూ సెక్రెటరీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు లాలాపేట పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. దేవా ప్రభాకర్ సంఘటన స్థలానికి చేరుకొని, నేర స్థలాన్ని పరిశీలించి మతుడిని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు రాయి తో కొట్టి చంపి ఉంటారనినిర్ధారించుకుని హత్య కేసు నమోదు చేశారు. మతుడు ఎత్తు 5.6 అడుగులు కాగా, చామనచాయగా ఉన్నాడని, నలుపు రంగు ఫ్యాంటు, తెలుపు బూడిద రంగు కలిగిన షర్టు ధరించాడని సిఐ ప్రభాకర్ తెలిపారు. లాలాపేట సిఐ కేసు దర్యాప్తుచేస్తున్నారు.

11 మంది జూదరులు అరెస్టు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :చట్టానికి విరుద్ధంగా అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని అర్బన్ సీఐ పి భాస్కర్ అన్నారు. పొన్నూరు పట్టణంలోని రైలు పేట వివేకానంద విగ్రహం వెనుక ఉన్న భవనంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 11 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.8260 నగదును స్వాధీన పరుచుకున్నట్లు అర్బన్ సీఐ పి భాస్కర్ తెలిపారు. ఏఎస్ఐ వీరాంజనేయులు, ఏఎస్ఐ రెహమాన్, కానిస్టేబుల్ పోతురాజు పాల్గొన్నారు.

ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దహనం

- సత్తెనపల్లిలో ద్విచక్ర వాహన ర్యాలీ - మోడి శవయాత్ర
- ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై దాడులకు నిరసన

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ఢిల్లీ సరిహద్దులలో నిరసన తెలుపుతున్న రైతులపై దాడులు చేయించి ఒక యువరైతు మృతికి కారణమైన హంతకుడు, కార్మిక ద్రోహి ప్రధాని మోడీ అని, బిజెపిని ఇక సాగనంపాలని రైతు సంఘం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య అన్నారు. రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రద్దు చేస్తానన్న నల్ల చట్టాలను దొడ్డి దోవలో అమలు చేస్తున్న నరేంద్ర మోడీ నిరంకుశ విధానాలకు ఢిల్లీ సరిహద్దుల్లో నిరసన తెలుపుతున్న రైతులపై దాడులు అన్యాయమన్నారు. ఈ దాడులకు నిరసనగా రైతు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం సత్తెనపల్లిలోని జాతీయ రహదారిపై ద్విచక్ర వాహన ర్యాలీ, మోడీ శవ యాత్ర చేశారు. అనంతరం ఐదు లాంతర్ల సెంటర్లో జాతీయ రహదారిపై మోడీ దిష్టిబొమ్మను దహనం చేశారు. తాలూకా సెంటర్లో జరిగిన సభకు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ అధ్యక్షత వహించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.మల్లేశ్వరి, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎ.వీరబ్రహ్మం, ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ, జై భీమ్ భారత్ పార్టీ నియోజకవర్గం ఇన్‌ఛార్జి జె.విజయ్ కుమార్, ఏఐటీయుసీ నాయకులు ఇర్మియా, కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తి, కౌలు రైతు సంఘం క్రోసూరు మండల కార్యదర్శి టి.హనుమంతరావు మాట్లాడారు. పంటలకు మద్దతు ధరల చట్టం చేయాలని, లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎం.నరసింహారావు, ఆర్.పూర్ణచంద్రరావు, సూరిబాబు, కె.నాగేశ్వరరావు, కె.శివ, ఆర్.పురుషోత్తం, జి.రజిని, సిహెచ్ నాగమల్లేశ్వరరావు, ఇ.లింగయ్య, జె.రాజకుమార్, షేక్ సాయిబాబా, షేక్ మస్తాన్‌వలి, డి.వెంకటేష్ పాల్గొన్నారు.

పింఛనివ్వడానికి ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవట

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రజల నుండి 128 ఫిర్యాదులను కలెక్టర్‌తోపాటు జెసి శ్యామ్‌ప్రసాద్, జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం స్వీకరించారు. అర్జిదార్లకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో భోజనాలు ఏర్పాటు చేశారు.

ఎస్టీ కాలనీపై చిన్నచూపు



మండల కేంద్రమైన నకరికల్లు శివారు ఎస్టీ కాలనీలో తరచూ విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతోందని, కొన్నిచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగి ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నాయని కాలనీకి చెందిన పరసా సాంబశివరావు, సొర సాని నాగరాజు తదితరులు ఫిర్యాదు చేశారు. సమస్యను స్థానిక ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడంలేదని, ఏడాదిన్నర కాలం నుండి తరచుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని చెప్పారు. ఎస్టీ కాలనీ కాబట్టే తమ ప్రాంతాన్ని చిన్నచూపు చూస్తున్నారని ఆవేదనకు గురయ్యారు.

భర్త చనిపోయి రెండేళ్లయినా..

తన భర్త చనిపోయి రెండేళ్లయిన తనకు వితంతు పింఛను ఇవ్వడం లేదని, గ్రామ సచివాలయ సిబ్బందిని, స్థానిక ప్రజా ప్రతినిధులను సంప్రదించినా న్యాయం చేయడం లేదని బొల్లాపల్లి మండలం రామాపురానికి చెందిన వృద్ధురాలు యర్రగొర్ల అక్కమ్మ ఫిర్యాదు చేశారు. ప్రస్తుత లబ్ధిదార్లకు ఇవ్వడానికే ప్రభుత్వం వద్ద డబ్బుల్లేవని, కొత్తవి ఇవ్వడం ఇప్పట్లో సాధ్యం కాదని చెబుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

వికలాంగ పింఛను ఇప్పించండి..

కాలికి గాయమై ఆపరేషన్ చేయించుకోగా అది వికటించి ఇప్పుడు తాను సరిగా నడవలేని స్థితిలో ఉన్నానని, వికలాంగురాలిగా పరిగణించి సదరం ధ్రువపత్రం, పింఛను ఇప్పించాలని నరసరావుపేటలకు చెందిన నర్సకుమారి కోరారు. మద్యానికి బానిసైన భర్త ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని, కుమారులు కూడా పట్టించుకోవడం లేదని వాపోయారు.

బాట కబ్జా చేసి బెదిరింపులు

తరతరాలుగా తమ కుటుంబానికి చెందిన 3 సెంట్లు స్థలానికి ముందు వైపు స్థలం కలిగి ఉన్న కుసం హరిబాబు అనే వ్యక్తి తమ స్థలంలోకి వెళ్లే బాటను కబ్జా చేసి మా స్థలానికి బాట లేదని దౌర్జన్యం చేస్తున్నారని, ఇదేమని ప్రశ్నిస్తే దూషిస్తూ మా పైనే కేసులు పెట్టారని వినుకొండ మండలం గోకనకొండకు చెందిన ముసిమ రాజేంద్ర ఫిర్యాదు చేశారు. పోలీసులు కూడా అధికార పార్టీ నాయకులకే వత్తాసు పలుకుతున్నారని, దీనిపై రెవెన్యూ అధికారులతో విచారణ జరిపి తన స్థలానికి బాట ఏర్పాటు చేయాలని విన్నవించారు.

ప్రమాద బీమా కోసం ఎదురు చూపులు

ట్రాక్టర్ డ్రైవర్ అయిన తన భర్త బుట్టి పిచ్చయ్య ఏడాదిన్నర క్రితం వ్యవసాయ పనులు చేస్తూ పొలంలోనే మృతి చెందారని, దీనిపై విచారణ జరిపిన అధికారులు తన భర్త బ్రెయిన్ స్ట్రోక్‌తో మృతి చెందినట్లు ధ్రువీకరించారని, వైయస్సార్ ప్రమాద బీమా కింద దరఖాస్తు చేసుకుని బీమా సొమ్ము కోసం ఎదురు చూస్తున్నామని రొంపిచర్ల మండలం కర్లకుంటకు చెందిన బుట్టి నాగమ్మ విన్నవించారు. ముగ్గురు పిల్లలతో కుటుంబ పోషణ భారంగా ఉందని, బీమాను త్వరితగతిన ఇప్పించాలని కోరారు.

పరిహారం ఎన్నిసార్లు అడిగినా

పులిచింతల ప్రాజెక్టుకు భూములిచ్చిన ముంపు బాధితుల్లో 23 మందికి పెంచిన నష్టపరిహారం ప్రకారం ఇంకా రూ.21 వేలు ఇవ్వాల్సి ఉందని, దీనిపై అధికారులను ఎన్నిసార్లు కలిసినా కాలయాపన చేస్తున్నారని కుంభ వెంకయ్య ఫిర్యాదు చేశారు.

ఇంటి పట్టా కోసం మూడున్నరేళ్లుగా

అందరికీ ఇళ్ల పథకం కింద తాను దరఖాస్తు చేసుకోగా ప్లాటు చూయించారని, పట్టా మాత్రం ఇవ్వకుండ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వినుకొండ పట్టణం డబ్బా సెంటర్ పెద్ద మసీదు ప్రాంతానికి చెందిన కూరగాయల విక్రేత షేక్ నాగూర్, షాహినా దంపతులు ఫిర్యాదు చేశారు. మూడున్నరేళ్లుగా ఇంటి పట్టా కోసం అనేకమార్లు గ్రామ సచివాలయం చుట్టూ, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగి విసిగిపోయామని, న్యాయం చేయాలని కోరారు.

లేబర్ సెస్‌ను తప్పనిసరిగా సేకరించాలి : కలెక్టర్

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

లేబర్ సెల్ సమన్వయ కమిటి సమావేశం జిల్లా కలక్టర్ ఎల్.శివశంకర్ అధ్యక్షతన పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ లేబర్ సెస్‌ను తప్పనిసరిగా సేకరించాలన్నారు. మండల ప్రత్యేకాధికారులు ఆయా మండలాల పర్యటనలో సంబంధిత అధికారులతో లేబర్ సెస్‌పై సమీక్షించాలని సూచించారు. బవన నిర్మాణ, ఏ ఇతర నిర్మాణ రంగంలోనైనా విధిగా సెస్ సేకరించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్యాంపసాద్, జిల్లా రెవెన్యూ అధికారి కె.వినాయకం, డిప్యూటి కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫ్ గాయత్రిదేవి, సహాయ కమిషనర్ ధనలక్ష్మి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

'ముస్లిముల సంక్షేమం కోసం వైసిపి కృషి'



ప్రజాశక్తి - చిలకలూరిపేట

ముస్లిముల సంక్షేమానికి వైసిపి ప్రభుత్వం పాటుపడిందని స్టేట్ మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ నుంచి రాష్ట్ర మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన షేక్ దరియావలి అన్నారు. స్థానిక అడ్డరోడ్డు వద్ద అమినియా మసీదు వద్ద సోమవారం జరిగిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముస్లిములకు 4 శాతం రిజర్వేషన్ కల్పిస్తే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ముస్లిములకు రాష్ట్ర వ్యాప్తంగా రూ.24 వేల కోట్లు ఖర్చు చేశారన్నారు. ఈ సందర్భంగా దరియావలికి పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

పలు గ్రామాల్లో ట్రైనీ కలెక్టర్ పర్యటన

ప్రజాశక్తి - నూజెండ్ల

పల్నాడు జిల్లా ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ సోమవారం మండలంలోని పర్యటించారు. పలు గ్రామా సచివాలయాలతోపాటు మండల కేంద్రమైన నూజెండ్లలోని మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. కార్యాలయాల పనితీరును పరిశీలించి ఎంపిడిఒ టి.వీరభద్రాచారి, ఇఒపిఆర్‌డి రవికుమార్‌తో మాట్లాడారు.

రైల్వేస్టేషన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

అమృత భారత్ స్టేషన్ పథకంలో భాగంగా సత్తెనపల్లి రైల్వేస్టేషన్‌లో రూ.11.03 కోట్లతో అభివృద్ధి పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సోమవారం వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ప్లాట్ ఫామ్ అభివృద్ధి, లిఫ్ట్ సౌకర్యం, తాగునీరు, ఫ్యాన్లు తదితర సౌకర్యాలు కల్పిస్తున్నామని గుంటూరు సీనియర్ డిఇఇ (టిఆర్) పి.రవితేజ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. వికసిత భారత్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన చిత్రలేఖన పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. కో-ఆర్డినేటర్ లక్ష్మినారాయణ, స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఒకటో తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-ఈపూరు

ప్రైవేటు పాఠశాలలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఒకటవ తరగతిలో ఉచితంగా చేరేందుకు బాల బాలికల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారులు కె.పి.బాబురెడ్డి, ఎ.రామతులసి తెలిపారు. విద్యాహక్కు చట్ట ప్రకారం ప్రైవేట్, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో 25శాతం సీట్లను పేదలైన ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, అనాథ, వికలాంగులు, హెచ్ఐవి బాధిత పిల్లలకు కేటాయించినట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీ నుండి దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని, వచ్చేనెల 14వ తేదీ నాటికి బాల, బాలికలు ఆధార్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, రేషన్ కార్డు, ఫొటోలతో http://csc.ap.gov.in వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

బైజూస్ ట్యాబ్‌లతో బోధించాలి



ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని వంగ వెంకటరెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పాఠశాల విద్య సంయుక్త సంచాలకులు లింగేశ్వర్‌రెడ్డి, నరసరావుపేట ఉప విద్యాశాఖ అధికారి కె.వేణుగోపాలరావు సోమవారం పరిశీలించారు. బైజుస్ టాబ్స్ ద్వారా బోధించాలని, ఇంట్రాక్టివ్ ప్లాట్ ప్యానల్స్‌ను ఉపయోగించి బోధన చేయాలని ఉపాధ్యాయులకు లింగేశ్వర్‌రెడ్డి సూచించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు.

ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన

జాతీయ రహదారిపై నిరసనలో మాట్లాడుతున్న ఎం.సూర్యనారాయణ

ప్రజాశక్తి - పెదకాకాని

ఢిల్లీ రైతు పోరాట డిమాండ్స్ నెరవేరే వరకు ఉద్యమం కొనసాగుతుందని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సూర్యనారాయణ అన్నారు. సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాలు పిలుపుమేరకు సోమవారం ఉదయం రైతు, కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన మర్రపు సూర్యనారాయణ మాట్లాడుతూ 29వ తేదీ వరకు మూడు రోజులు నిరసనలు తెలుపుతామన్నారు. రైతాంగానికి, కార్మికులకు నష్టం చేకూర్చే ప్రపంచ వాణిజ్య సంస్థతో ఒప్పందాలను వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర బిజెపి విధానాలను వ్యతిరేకించాలన్నారు. మద్దతు ధరలు చట్టం చేస్తానని, రైతుకు రెట్టింపు ఆదాయం చేస్తానని హామీ ఇచ్చిన నరేంద్ర మోడీ దీనికి భిన్నంగా పార్లమెంట్లో దొడ్డి దారిన పార్లమెంట్ లో 175 చట్టాలు చేసి దొడ్డి దారుణ వ్యవసాయ రంగాన్ని, పరిశ్రమలను దెబ్బతీసే విధంగా చేస్తున్నారన్నారు. కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ ఢిల్లీ సరిహద్దు రైతు ఉద్యమానికి అందరూ మద్దతు తెలపాలన్నారు. గత వారం నుండి ఢిల్లీ చుట్టుపక్కల జరుగుతున్న రైతులు పోరాటంలో యువరైతు చనిపోవడం అనేకమంది గాయాలపాలయ్యారన్నారు. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై విచక్షణ రహితంగా దాడులు చేయడం ధ్వంసం చేయటం దుర్మార్గం అన్నారు . ముందుగా సెంటర్ నుండి జాతీయ రహదారి వరకు ర్యాలీ నిర్వహించారు. తర్వాత జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమం సభ జరిగింది. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కంచుమాటి అజయ్‌కుమార్, ఈమని అప్పారావు, సిఐటియు జిల్లా నాయకులు నళిని కాంత్.ఏఐటియుసి జిల్లా కార్యదర్శి హనుమంతరావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు పుప్పాల సత్యనారాయణ, రైతు కూలి సంఘం నాయకులు దానబోయిన భాస్కర్ రావు , ఉల్లిగడ్డ నాగేశ్వరావు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ చిష్టి, కాకుమాను నాగేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సిసి రోడ్లు, సైడ్ కాల్వలు నిర్మించాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని 22వ వార్డు సుందరయ్య నగర్, భగత్ సింగ్ నగర్ లో సైడ్ కాల్వలు, సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరుతూ సోమవారం ఆ ప్రాంత ప్రజలు కార్పొరేషన్ కమిషనర్ వి నిర్మలా కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. సిమెంట్ రోడ్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని, సైడ్ కాలువలు లేక ఎక్కడ మురుగు అక్కడే నిలిచిపోతుందని, అందువల్ల దోమలు బారిన పడిన ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని విన్న వించారు. ఎన్నో సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు జంజనం శివ భవన్ నారాయణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, స్థానికులు ప్రజలు దుర్గ, దేవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ వి నిర్మలా కుమార్ స్పందించి సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.

త్వరలో టిడిపిలో చేరతా : లావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

తాను త్వరలో తెలుగుదేశంలో చేరనున్నట్టు నర్సరావుపేట ఎంపి లావు కృష్ణదేవరాయులు తెలిపారు. ఈమేరకు సోమవారం గుంటూరులో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్ర బాబు నాయుడు సమక్షంలో చిలకలూరి పేట, నర్సరావుపేటలో జరిగే బహిరంగ సభలో టిడిపిలో చేరనున్నట్టు తెలిపారు. తాను మళ్లీ ఎంపిగా గెలిస్తే గత ఐదేళ్లలో తాను ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ప్రాజెక్టులను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఇప్పటికే అటవీ, పర్యావరణ అనుపొందిన వరికపూడిశెల ఎత్తిపోతల నిర్మాణాన్ని పూర్తిచేస్తానన్నారు. జలజీవన్‌మిషన్ ద్వారా రూ.1200 కోట్లతో వాటర్ గ్రిడ్ ఏర్పాటు ద్వారా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణ, సాగర్ కుడికాలువను స్థిరీకరించి గోదావరి, పెన్నా నది అనుసంధానం, రూ.3వేల కోట్లతో జాతీయ రహదారులు.రూ.500కోట్లతో పిడుగురాళ్ల మెడికల్ కళాశాలను పూర్తి చేస్తామన్నారు. పల్నాడు జిల్లా లోని నర్సరావుపేట, మాచర్లలోకేంద్రీయ విద్యాలయాల ఏర్పాటు, సిఎం శ్రీ యోజన పథకం ద్వారా మండలంలోని ప్రభుత్వ పాఠశాలలలో అధునాతన స్మార్టు తరగతులు ఏర్పాటు కు కృషి చేస్తానన్నారు. ఎంపిగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలిపారు. గత ఐదేళ్లలో ప్రజలు చూపిన ఆదరణను మరువలేనిదన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇదే ఆదరణ చూపాలన్నారు.

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు :జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వెంటనే పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి ఆదేశిం చారు.సోమవారం కలెక్టరేట్ కార్యా లయం నుంచి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఓ పెద్ది రోజాతో కలిసి ఇళ్ళ పథకం స్థలాల రిజిస్ట్రేషన్లు, జగనన్న పాలవెల్లువ, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఓటరు దరఖాస్తుల పరిష్కారం, రెవెన్యూ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు, సచివాలయ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదలందరికీ ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసి మంగళవారం సాయంత్రం నాటికి పూర్తి చేసేలా సచివాలయ ఉద్యోగులతో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తహశీల్దార్లు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తప్పుల సవరణ, డేటాకు సంబంధించిన సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ శాఖ అధికారుల దృష్టికి తీసుకువచ్చి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వెంటనే పరిష్కరించి రిజిస్ట్రేషన్లు చేయించాలన్నారు. రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో రికార్డులను పెండింగ్ లేకుండా వెబ్‌ల్యాండ్-2లో అప్డేట్ చేయాలన్నారు. పాల వెల్లువ మూడవ విడతలో అమలు జరుగుతున్న మండలాల్లోని పాల సేకరణ కేంద్రాల్లో ప్రతి రోజు కనీసం 150 లీటర్లు పాడి రైతుల నుంచి పాలు సేకరించేలా సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లను సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజక వర్గాల్లోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతుల కల్పనపై సూపర్వైజరి అధికారులు బాధ్యత తీసుకోవాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. సోమవారం నగరంలోని రైల్‌పేట, సీతారామ్‌నగర్, మంగళదాస్ నగర్, ఇజ్రాయిల్‌పేట, వెంకట్రావ్ నగర్, సంగడిగుంట, ఐపిడి కాలనీ, పొన్నూరు రోడ్డు తదితర ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో కమిషనర్ అధికారులతో కలిసి పరిశీలించి, మౌలిక వసతుల ఏర్పాటుపై తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బిఎల్ఓ సహకారంతో మౌలిక వసతుల కల్పనపై నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వద్దులు, వికలాంగులకు వీలుగా ర్యాంపులు, అలాగే విద్యుత్, తాగునీటి సరఫరా, మరుగు దొడ్లు వంటి కనీస వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పోలింగ్ కేంద్రాలు

ప్రైవేటు విద్యా సంస్థల్లో ఉంటే సదరు యాజమాన్యాలతో మాట్లాడి ఏర్పాట్లపై చర్యలు తిసుకోవాలన్నారు.పర్యటనలో పలు ప్రాంతాల్లో పోలింగ్‌కేంద్రాల గదులు చిన్నవిగా వుండడం గమనించి అదే ఆవరణలో పెద్దగా వున్న గదులను ఎంపిక చేయాలన్నారు. పర్యటనలో సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, డిప్యూటీ సిటీ ప్లానర్లు, ఎసిపిలు, టిపిఎస్‌లు ఇతర అధికారులు పాల్గొన్నారు.

కార్మిక సంఘాల నాయకులపై కేసు కొట్టివేత

ప్రజాశక్తి-గుంటూరు :మున్సిపల్ కార్మికులను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు గత టిడిపి ప్రభుత్వం తీసుకొచ్చిన 279 జీవో రద్దు చేయాలని రాష్ట్రవ్యాప్త పోరాటంలో భాగంగా గుంటూరు కార్పొరేషన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు, కార్మిక సంఘ నాయకులపై మోపబడిన అక్రమ కేసును సోమవారం 2వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కొట్టివేశారు. 2018లో జిఎంసి ప్రధాన కార్యాలయంలో వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంపా ్లయీస్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, ది గుంటూరు జిల్లా మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి బి.ముత్యాలరావు, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సోమి

తీర్పు అనంతరం కోర్టు వద్ద నాయకులు, న్యాయవాది

శంకరరావు, ఇంజనీరింగ్ యూనియన్ నాయకులు ఇ.మధుబాబు, వెహికల్ షెడ్ నాయకులు నడికొట్ట రమణపై పోలీసులు ఐపిసి సెక్షన్ 143, 341 క్రింద నమోదు చేసిన కేసు సరైనది కాదని, అక్రమమైన కేసు అని అడ్వకేట్ శేషగిరి వాదించారు. ఈ సందర్భంగా నాయకులు అడ్వకేట్ శేషగిరికి ధన్యవాదాలు తెలియజేశారు.

జిజిహెచ్ నాట్కో కేంద్రంలో డైనింగ్ హాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో నూతనంగా రూ.10 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్ ను నాట్కో ఫార్మ వ్యవస్థాపకులు, చైర్మన్ విసి నన్నపనేని సోమవారం ప్రారంభించారు. క్యాన్సర్ సెంటర్ కు అదనంగా కేటాయించిన స్థలం లో వసతులు ఏర్పాటు పై వి సి నన్నపనేని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ వివిధ విభాగధిపతుల తో చర్చించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ఈ క్యాన్సర్ కేంద్రం రోజుకు వందలాది మంది క్యాన్సర్ రోగులకు సేవలు అందిస్తున్నదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ సెంటర్ కార్పొరేట్ ఆసుపత్రిగా ఎదిగిందని ఆయన చెప్పారు. ఆసుపత్రి లో పని చేసే సిబ్బందికి డైనింగ్ హాలును అందుబాటులో తీసుకుని రావడమే కాకుండా ఎంతో అందంగా తీర్చి దిద్దారని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం ఎలాంటి ఖర్చు లేకుండా కార్పొరేట్ సేవలు అందించడం అభినందనీయమని ఆయన అన్నారు. స్కూల్ ఆఫ్ నర్సింగ్ భవనం నిర్మించాలని కోరుతూ డాక్టర్ కిరణ్ కుమార్ నన్నపనేని వెంకన్న చౌదరి కి వినతి పత్రం అందచేశారు. క్యాన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దుర్గా ప్రసాద్, డాక్టర్ శివరామకష్ణ, డాక్టర్ వెంకట రెడ్డి, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ మురళి, డాక్టర్ శ్రీనివాస్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆషా సజని, నాట్కో వైస్ చైర్మన్ నన్నపనేని సదాశివ రావు, సమన్వయ కర్త వై అశోక్ కుమార్ పాల్గొన్నారు.



నారా లోకేష్ ని కలిసిన ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు

ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తా

టిడిపి నేత నారా లోకేష్

ప్రజాశక్తి మంగళగిరి

మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరుతూ మంగళగిరి ప్రజా ఆరోగ్య వేదిక నాయకులు సోమవారం టిడిపి నేత నారా లోకేష్ నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని, భవనాన్ని ఆధునికరించాలని కోరారు. అదే విధంగా వైద్యులను, ఉద్యోగుల సంఖ్యలను పెంచాలని విన్నవించారు. లోకేష్ స్పందించి మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేస్తానని హామీనిచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలో మూడు లక్షల పైగా జనాభా ఉన్నారని, అందుకు అవసరమైన విధంగా మంగళగిరి ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరారు. ఎమర్జెన్సీ కేసులు, ఆపరేషన్ కేసులు విజయవాడ, గుంటూరు నగరాలకు ఈ ప్రాంత ప్రజలు పోవాల్సి వస్తుందని, అందువల్ల మంగళగిరి ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరమైన ప్రభుత్వ ఆసుపత్రిని అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం రైట్ టు హెల్త్ యాక్ట్ ప్రతిని ఆయనకు అందజేశారు. కార్యక్రమంలో ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ కె వి ఎస్ సాయి ప్రసాద్, నాయకులు ఎం నాగేశ్వరావు, సిందే బాలకృష్ణ, బి రాజేష్ పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు :ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో భాగంగా ఆర్థికపరమైన అంశాలపై అవగాహన, సైబర్, డిజిటల్ లావాదేవీల జాగ్రత్తలపై ఆవగాహన కార్యక్రమాలు చేపట్టాలని బ్యాంకు అధికారులను జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని జరిగిన కార్యక్రమంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలపై రూపొందించిన పోస్టర్లను, బుక్‌లెట్లను జేసీ రాజకుమారి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లీడ్ బ్యాంక్ మేనేజర్ మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్‌బిఐ ఆదేశాల మేరకు ప్రతి ఏటా ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు ఫిబ్రవరి 26 నుండి మార్చ్ 1వ తేది వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో విద్యార్థులకు, యువతకు ఆర్థిక పరమైన అంశాలపై అవగాహన, సైబర్, డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే బ్యాంకు అకౌంట్ యొక్క ప్రాధాన్యత , పొదుపు, ఖర్చులకు సంబంధించిన అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ పెద్ది రోజా, డిప్యూటీ కలెక్టర్ స్వాతి , ఆర్డిఓ పి.శ్రీఖర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భవనిర్మాణ కార్మికుడు మృతి

అంత్యక్రియలకు యూనియన్ ఆర్థిక సాయం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

పట్టణంలోని 19వ వార్డుకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు (తాపీ మేస్త్రి) పసుపులేటి మాణిక్యం (63) అనారోగ్యంతో మృతి చెందగా సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. మాణిక్యం నెల రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్నారు. భౌతికకాయాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాదరావు, కార్మికులు సోమవారం ఉదయం సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం సత్తెనపల్లి తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో రూ.10 వేలు అందించారు. నివాళులర్పించిన వారిలో మహేష్, ఆదినారాయణ, బాల స్వామి, కొండ, సుభాని, సీతయ్య, ఆంజనేయులు ఉన్నారు.

అర్ధాకలితో భవన నిర్మాణ కార్మికులు : టిడిపి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

నాసిరకం మద్యం సరఫరా చేస్తూ ప్రజల జీవితాలతో జగన్మోహన్‌రెడ్డి చెలగాటమాడుతున్నారని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. మన్నెం శారదాదేవి రచించిన 'నవ్యాంధ్ర రాష్ట్రం - బాబు రావాలి బాగు చేయాలి' పుస్తకాన్ని సత్తెనపల్లి రఘురాం నగర్‌లోని టిడిపి ప్రజావేదికలో సోమవారం నక్కా ఆనందబాబు, టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కన్నా లక్ష్మీనారాయణ, మాజీ ఎమ్మెల్యే వైవి ఆంజనేయులు ఆవిష్కరించారు. ఆనందబాబు మాట్లాడుతూ ఇసుకను దోచుకుతింటూ భవన నిర్మాణ కార్మికుల కడుపు కొడుతున్నారని అన్నారు. ఇసుక లేకపోవడంతో రాష్ట్రంలోని 40 లక్షలమంది భవన నిర్మాణ కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని చెప్పారు. సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి ఉద్యోగులందరని జగన్మోహన్‌రెడ్డి మోసం చేస్తున్నారని విమర్శించారు. జగన్‌రెడ్డిని రాష్ట్రం నుండి తరిమికొట్టేందుకు ప్రతి కార్యకర్తా కంకణబద్ధులై పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల సంఘం ఆదేశించినా నిర్లక్ష్యమే : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

నిబంధనల ఉల్లంఘనపై దర్యాప్తునకు ఎన్నికల సంఘం ఆదేశించినా కలెక్టర్, స్థానిక అధికారులకు చీమ కుట్టినట్లుగా కూడా లేదని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. పట్టణంలోని తన నివాసంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో అధికారుల ఉల్లంఘనలపై రెండ్రోజుల్లో విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఈసీ ఆదేశించినా ఎందుకు ఖాతరు చేయడం లేదని అధికారులను ప్రశ్నించారు. వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త రాజేష్ నాయుడు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనడంపై ఈసీకి ఫిర్యాదు వెళ్లిందని, దీనిపై స్పందించిన ఎన్నికల సంఘం విచారణ చేసి నివేదిక పంపాలని కలెక్టర్‌కు లేఖ పంపించిందని చెప్పారు. దీని మీద ఎన్నికల సంఘాన్ని మళ్లీ ఆశ్రయిస్తామన్నారు.

నేను, ఎంపీ కలిసి టిడిపిలో చేరతాం : మక్కెన మల్లికార్జునరావు

ప్రజాశక్తి - వినుకొండ

చంద్రబాబు ద్వారానే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని నమ్మి టిడిపిలో చేరుతున్నానని మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ప్రకటించారు. తనతో పాటు వినుకొండ నియోజకవర్గంలోని తన బృందమంతా టిడిపిలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్లుగా తెలిపారు. ఈ మేరకు టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులును సోమవారం ఆయన నివాసంలో కలిశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలు, తాను జీవి ఆంజనేయులు నేతృత్వంలో త్వరలో చంద్రబాబు నాయుడు సమక్షంలో టిడిపిలో చేరతామన్నారు. జీవి ఆంజనేయులును ఎమ్మెల్యేగా గెలిపించేందుకు పని చేస్తామన్నారు. వినకొండలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు దౌర్జన్యాలు, దుర్మార్గాలు పెరిగాయని, లా అండ్ ఆర్డర్ పని చేయడం లేదని అన్నారు. తాను, ఎంపీ సమక్షంలోనే రైతు నరేంద్రపై ఎమ్మెల్యే చెప్పుతో దాడి చేయబోయారని, పైగా అతన్నే జైల్లో పెట్టించారని విమర్శించారు. మాచర్ల సీఎం ప్రోగ్రాంలో డాక్టర్ లతీష్‌రెడ్డిని దుర్భాషలాడారన్నారు. వ్యక్తిగత దూషణలు సరికాదని, శివశక్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను తప్పు పట్టవద్దని అనేక సార్లు చెప్పినా వినిపించుకోలేదన్నారు. ఆయనకు తగిన విధంగా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయల వద్ద నుండి తాను రూ.మూడు కోట్లు తీసుకున్నట్లు ఎమ్మెల్యే చేస్తున్న ప్రచారం అవాస్తవమన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను సిఎంతోపాటు స్థానిక ఎమ్మెల్యే విస్మరించారని, వినకొండకు తెస్తానని చెప్పిన పరిశ్రమలు, కళాశాలలు ఎక్కడని ప్రశ్నించారు. జనసేన టిడిపి సంయుక్త అధికారంలోకి రాగానే వల్ల అవినీతి అక్రమాలపై విచారణ జరిపించి జైలుకు పంపించడం ఖాయమన్నారు. సమావేశంలో నాయకులు ఎల్.వెంకట్రావు, షమీంఖాన్, పివి సురేష్ బాబు, ఎం.కొండలరావు, జి.కోటేశ్వరరావు, పి.అయుబ్ ఖాన్, పి.నాగేశ్వరరావు, ఆర్.జగ్గారావు పాల్గొన్నారు.

మక్కెనకు రూ.40 లక్షలిచ్చాం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - వినుకొండ

ఎన్నికల సమయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుకు తాను రూ.40 లక్షలిచ్చానని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. సోమవారం సాయంత్రం తన క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. నియోజకవర్గంలో చేపల సొసైటీ చెరువుల సంపదను ప్రజల సొమ్మును మక్కెన మల్లికార్జునరావు తింటున్నారని, వాటిని తొలగించి ఆయా గ్రామాల ఆదాయ వనరుగా అప్పగించినందుకు తనపై కక్షగట్టి ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మర్రి రాజశేఖర్, జంగా కృష్ణమూర్తి, అయోధ్య రామిరెడ్డి సమక్షంలో ఆర్థిక పరమైన లావాదేవీలు చర్చ జరగలేదా? అని న్రపశ్నించారు. శ్రీకృష్ణదేవరాయలు రూ.10 కోట్లు ఇస్తానంటే నీవు బ్యాగు తీసుకెళ్లలేదా? అని నిలదీశారు. వేల్పూరులో రైతు నరేంద్రను చెప్పుతో కొడతానన్న మాట వాస్తవమేనని, బ్రోకర్ అని సంబోధించినందుకే అలా చేశానని అన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు వెంకటరామిరెడ్డి, యార్డు చైర్మన్ చిన్నబ్బాయి, ఎం.రాజయ్య పాల్గొన్నారు.

వంద పడకలతో ఆస్పత్రి ప్రారంభం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వైఎస్ఆర్ వైద్య కళాశాలలో తొలి విడదల 100 పడకలతో వైద్యశాలను, పట్టణంలోని మహాత్ముల విగ్రహాలను రాజ్యసభ సభ్యులు ఆళ్ల ఆయోద్య రామిరెడ్డి, ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి, వైసిపి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ సోమవారం ప్రారంభించారు. వైద్యసేవలు జూన్ నుండి మొదలవుతాయన్నారు. ఎంపీ మాట్లాడుతూ పిడుగురాళ్ల బైపాస్ పూర్తి చేయడానికి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి ఎంతగానో కష్టపడ్డారన్నారు. వచ్చేనెల13వ తేదీ నాటికి పూర్తిస్థాయి నిర్మాణం అవుతుందని, ఒక వైపున భారీ వాహనాలు తో రాకపోకలు జరిపించవచ్చని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పల్నాడు జిల్లాకు మణిహారంలో మెడికల్ కళాశాల నిర్మాణం జరుగుతుందని అన్నారు. పిడుగురాళ్ల పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎన్నో ఏళ్లగా పంచాయతీ భవనంలోనే మున్సిపల్ కౌన్సిల్ సమావేశాలు, మున్సిపల్ అధికారుల పనులు నిర్వహణ జరుగుతుందని, అందుకే నూతన భవనం నిర్మించామని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

ప్రజాశక్తి - విజయపురిసౌత్ : ఎత్తిపోతల గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని మార్కాపురం డీఎఫ్ఓ విగ్నేష్ అప్పావు అన్నారు. ఎత్తిపోతలలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలను ఆయన సోమవారం సందర్శించారు. నూతనంగా నిర్మించిన అర్ఓ వాటర్ ప్లాంట్‌ను ఆయన పరిశీలించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల కోసం మెరుగైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ జి.దుర్గాభవాని, ఉపాధ్యాయులు డీఎఫ్ఓను సన్మానించారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ టి.సత్యనారాయణ, సెక్షన్ ఆఫీసర్ వెంకట్రావు, బీట్ ఆఫీసర్ అబ్దుల్లా, వార్డెన్ టి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అమ్మాయి పుట్టినందుకు భర్త మరో పెళ్లి

ఫిర్యాదులు స్వీకరిస్తున్న ఎస్పీ రవిశంకర్‌రెడ్డి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

అర్జిదార్ల విశ్వాసం పొందేలా జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులు సకాలంలో పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి అఆదేశించారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. కుటుంబ, ఆస్తి, ఆర్థిక వివాదాలు, ఉద్యోగం పేరుతో మోసాలకు సంబంధించి ఫిర్యాదులు అందాయి. అర్జిదార్లకు దాతల సహకారంలో భోజనాలు సమకూర్చారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) ఆర్.రాఘవేంద్ర, ఎఆర్ అదనపు ఎస్పీ డి.రామచంద్రరాజు, ఎఆర్ డీఎస్పీ మహాత్మాగాంధీరెడ్డి, దిశ డీఎస్పీ ఎం.సుధాకరరావు, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు. పొలంలో మొక్కజొన్న, నువ్వులు, జొన్న పంటలు వేయగా గ్రామానికి చెందిన కొందరు ఆ పంటలను ట్రాక్టర్లతో దున్నేశారని అచ్చంపేట మండలం కోనూరుకు చెందిన శాఖమూరి శ్రీనివాసు ఫిర్యాదు చేశారు.

ఆస్తి కోసం తల్లి, చెల్లి దాడి చేశారు

తండ్రి నుండి తనకు వారసత్వంగా రావాల్సిన పొలాన్ని తల్లి అక్రమంగా కుమార్తెలకు ఇవ్వాలని చూస్తోందని, దీనిపై ఇదేమని ప్రశ్నించినందుకు రెండేళ్ల క్రితం తల్లి, చెల్లెలు తనపై దాడి చేసి తీవ్రంగా కొట్టారని చిలకలూరిపేట మండలం గంగన్నపాలేనికి చెందిన ఓబుళాపురం కోటేశ్వరరావు ఫిర్యాదు చేశారు. తల్లి, చెల్లి దాడి వల్ల తన తలకు 4 సార్లు చికిత్స చేయించుకున్నానని, అయినా ఆరోగ్యం మెరుగుపడడం లేదని చెప్పారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు.

అమ్మాయి పుట్టిందని వదిలేసిన భర్త

గుంటూరు జిల్లా తెనాలికి చెందిన నునుసావత్ గోపయ్యతో తనకు వివాహమైందని, అమ్మాయి పుట్టిందనే కారణంతో మద్యం సేవించి కొట్టడం, వేధింపులకు పాల్పడడంతో పుట్టింటికి వచ్చానని పిడుగురాళ్ల మండలం సింగరాయపాలెం తండాకు చెందిన కౌసల్యా భాయ్ ఫిర్యాదు చేశారు. వివాహ సందర్భంలో తన తల్లిదండ్రులు రూ.8 లక్షల వరకు కట్నం ఇచ్చారని, అయితే ఇప్పుడు తన భర్త గుట్టు చప్పుడు కాకుండా మరో మహిళను వివాహం చేసుకున్నాడని వాపోయారు.

చెల్లి బావ ఇంటిని ఆక్రమించాలని చూస్తున్నారు.

తన చెల్లి పెద్దలను ఎదిరించి వివాహం చేసుకుని చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిందని, మాతో ఆమెకు సంబంధం లేదని కూడా అప్పట్లో పోలీసుల సమక్షంలోనే చెప్పిందని అమరావతి మండలం అత్తులూరుకు చెందిన మేకల గోపి ఫిర్యాదు చేశారు. తన చెల్లి చర్య వల్ల తండ్రి దిగులు పడి ఆకస్మికంగా మరణించారని, అయితే ఇప్పుడు ఇంటిపై తనకూ హక్కు ఉందంటూ చెల్లి తన భర్తతో కలిసి తనపై దాడికి పాల్పడి తిరిగి తనపై కేసు పెట్టారని దీనిపై చెప్పారు. దీనిపై తాను అమరావతి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు.

భూమిని ఆక్రమించి దౌర్జన్యం

25 ఏళ్ల క్రితం తమ పూర్వీకులకు చెందిన కొంత భూమితో పాటు రైతులకు చెందిన మొత్తం 24 ఎకరాల వ్యవసాయ భూమిని ఈపూరు మండలం ఇనుమెళ్లలో కొనుగోలు చేశానని, తన పొలానికి ఉన్న హద్దులను తొలగించి రెండు నెలల క్రితం అదే గ్రామానికి చెందిన మందపాటి శంకరయ్య తనకు చెందిన 24 ఎకరాల పొలాల్లోకి వెళ్లేందుకు తన పొలంలోనే ఉన్న 10 సెంట్లను ఆక్రమించారని ఇదేమని ప్రశ్నిస్తే దుర్భాషలాడుతున్నాడని నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్ కు చెందిన బత్తుల శ్రీనివాసరాజు ఫిర్యాదు చేశారు. పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేసినా పోలీసులు కాలయాపన చేస్తున్నారన్నారు. బొల్లాపల్లి మండలం గండిగనుమలకు చెందిన రామావత్ లక్ష్మీ నాయక్ తనకు 4 ఎకరాల పొలానికి సంబంధించి పక్క పొలంలో గుండా ఆరు అడుగుల లోతులో పైపు ద్వారా నీటిని తెచ్చుకుంటుండగా పొలం యజమాని పైపు తీసేయమని ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదులో వివరించారు.

ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న నర్రా బాలకృష్ణ

ముత్తూట్ ఫైనాన్స్ బ్యాంకు ప్రారంభం

ప్రజాశక్తి- పెదనందిపాడు రూరల్

రైతులను, సన్న కారు వ్యాపారస్తుల అభివృద్ధికి కృషి చేస్తూ వారికి చేయూతనిచ్చే బ్యాంకులను ప్రజలు అభిమానిస్తారని పెదనందిపాడు మాజీ ఎంపీపీ నర్రా బాలకృష్ణ, నందిపాటి సూపే రావు, శాఖమూరి చెంచుబాబు అన్నారు. పెదనందిపాడు లో సోమవారం సాయంత్రం స్థానిక గాంధీ బొమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన ముత్తూట్ మనీ బ్యాంకు (ముత్తూట్ ఫైనాన్స్ అనుబంధసంస్థ)ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు బ్యాంకు అభివృద్ధికి పలు సూచనలు చేశారు. బ్యాంక్ అభివృద్ధి కార్యక్రమాల గురించి రీజినల్ మేనేజర్ హరికృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పారిశ్రామికవేత్త అరవపల్లి రామ సుబ్బారావు, కొత్త శేషగిరిరావ, ఎం శ్రీనివాసరావు, బ్రాంచ్ మేనేజర్ రామ కిషోర్, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

నూతన సచివాలయ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - కొల్లిపర :రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కే సాధ్యమని జెడ్పీ చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా అన్నారు. సోమవారం మండల కేంద్రమైన కొల్లిపరలోరాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి, శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్‌తో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత రూ.20 లక్షల ఎంపీ నిధులతో అభివృద్ధి చేసిన హిందూ స్మశాన వాటిక, గ్రామపంచాయతీ కార్యాల యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రామ సచివాలయ భవనాన్ని, వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రిస్టినా మాట్లాడుతూ ముఖ్యమంత్రి సచివాలయ వాలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చి దళారీ వ్యవస్థను రూపుమాపి ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారునికి చేరుకునే విధంగా ఏర్పాటు చేశారని అన్నారు. రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి మాట్లాడుతూ కొల్లిపర మండల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు . కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి, ఎంపీడీవో విష్ణు ప్రసాద్, సర్పంచ్ పిల్లి రాధిక తదితరులు పాల్గొన్నారు.

సిద్ధం మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - తాడికొండ : మార్చి 3న మేదరమెట్లలో జరగనున్న నాలుగవ విడత సిద్ధం మహాసభను జయప్రదం చేయాలని ప్రత్తిపాడు శాసనసభ్యులు తాడికొండ నియోజకవర్గ ఇన్చార్జి మేకతోటి సుచరిత కోరారు. సోమవారం మీడియాతో మాట్లాడుతు ఇప్పటికే రాప్తాడు, భీమిలిలో సిద్ధం మహాసభ విజయవంతం అయిందన్నారు. ఎన్నికలలో వైసిపి ఒంటరి పోరుతో ఎన్నికల బరిలోకి దిగుతుందన్నారు. విజయం సాధిస్తుందన్నారు.

పారిశుధ్యాన్ని పరిశీలించిన కమిషనర్

తాగునీటి నమూనాల సేకరణ

ప్రజాశక్తి తెనాలి

వార్డు పర్యటనలలో భాగంగా సోమ వారం మున్సిపల్ కమిషనర్ బి శేషన్న 30, 31 వ వార్డులలో పర్యటించారు. చెత్త సేకరణ విధానాన్ని స్వయంగా పరిశీలించారు. వ్యాపారుల డి అండ్ టి లైసెన్సులను పరిశీలించారు. వ్యాపారులు ప్రతి ఒక్కరు లైసెన్సులను రెన్యువల్ చేయించు కోవాలని, లేని యడల వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. చెంచుపేట కెస్ఎం హైస్కూల్, మరావతి ప్లాట్స్ ప్రాంతాలలో తాగునీటిని పరిశీలించారు. మున్సిపల్ ఏఈల ద్వారా శాంపిల్స్ సేకరించి వాటిని పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్షిత మంచినీటిలో ఎలాంటి కాలుష్యం లేదని వెల్లడించారు. ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ ఎ రామచంద్రరావు, మున్సిపల్ డీఈలు సిబ్బంది ఉన్నారు.

సురక్షిత తాగునీరు అందించాలి : సిపిఎం

పట్టణ ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరాలో మున్సిపల్ అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి శేషన్నను కోరినట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్ సోమవారం తెలిపారు. ఇటీవల గురవయ్య కాలనీలో వాంతులు విరోచనాలతో మహిళ మృతి చెందటం పట్ల ఆయన ఆ ప్రాంతంలో పర్యటించినట్లు చెప్పారు. తాగునీటిపై కొన్నిచోట్ల సమస్యలు వివరించామని, అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు.

అశ్లీలతను ప్రతిఘటించాలి

-కామోత్సవ దహనం పుస్తకావిష్కరణలో డాక్టర్ కొత్తపల్లి రవిబాబు

ప్రజాశక్తి - తెనాలి

అశ్లీలతపే రూపంలో ఎదురైన దానిని ప్రతిఘటించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ప్రజాసాహితి సంపాదకులు, అశ్లీలత ప్రతిఘటన వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ కొత్తపల్లి రవిబాబు అన్నారు. పట్టణానికి చెందిన అభ్యుదయ రచయితల సంఘం, అశ్లీలత ప్రతిఘటన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సిపిఐ కార్యాలయంలో సోమవారం రాత్రి అశ్లీలత ప్రతిఘటన వేదిక వ్యవస్థాపకులు ఈదర గోపీచంద్ సంపాదకత్వంలో వెలువడిన 'కామోత్సవ దహనం' పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1987 ప్రాంతంలో ప్రముఖ కవి గుంటూరు శేషేంద్ర శర్మ రచించిన 'కామోత్సవ్' అశ్లీల రచన ధారావాహికగా ఓ వార పత్రికలో ప్రచురితం కాగా, దానిని ఖండిస్తూ వ్యాసాలు రాసినందుకు తనపై కేసులు నమోదయ్యయని, చివరకు వీగిపోయాయన్నారు. ఈదర గోపీచంద్ మాట్లాడుతూ ధారావాహికగా ప్రచురితమైన ఆ రచనను శేషేంద్ర శర్మ తనయుడు నవలగా మార్చి అందుబాటులోకి తెచ్చారని, వాటిని వ్యతిరేకస్తూ రాసిన వ్యాసాలు, పలు పత్రికల్లో ప్రచురితమైన అంశాలను క్రోడీకరించి, ఆ అశ్లీలతను ప్రజలకు తెలియజేసేందుకే 'కామోత్సవ దహనం' పేరిట పుస్తకాన్ని ప్రచురించామని చెప్పారు. కార్యక్రమంలో అశ్లీల ప్రతిఘటన వేదిక రాష్ట్ర కార్యదర్శి బీరం సుందర్రావు, అరసం జిల్లా అధ్యక్షులు చెరుకుమల్లి సింగారావు, విశ్రాంత ప్రొఫెసర్ బి లలితానంద ప్రసాద్, ఏఐటీయూసీ నాయకులు పి వెంకటేశ్వరరావు, రచయితలు డాక్టర్ అయినాల మల్లేశ్వరరావుసాహితీ ప్రియులు పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణలో రవిబాబు, గోపీచంద్ తదితరులు

ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు ఆహ్వానం

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : మండలంలోని ప్రైవేటు పాఠశాలల్లో 2024 - 25 విద్యా సంవత్సరంలో ఉచితంగా విద్య అభ్యసించడానికి 1వ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తునట్లు ఎంఇఒ శోభాచంద్, శ్రీనివాసరెడ్డి తెలిపారు. మార్చి 14వరకు ఆన్‌లైన్ ద్వారా http://cse.ap.gov.in ధరఖాస్తు చేసుకోవడానికి అవకాశముందని, వివరాలకు టోల్‌ఫ్రీ నంబర్ 80042 58599 సంప్రదించాలన్నారు.

ఐటిఐ కళాశాలలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రజాశక్తి తెనాలి :స్థానిక చినరావూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సోమవారం ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. మార్చి ఒకటో తేదీ వరకు నిర్వహిస్తున్న ఫైనాన్షియల్ లిటరసి వారోత్సవాలలో భాగంగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో కౌన్సెలర్లు ఎం. రామ కష్ణ, వి.ప్రకాష్ బాబు ఆర్థిక అక్షరాస్యత పై విద్యార్థులకు వివరించారు. సామాజిక భద్రతా పథకాలైన ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమద్ధి యోజన, ఈ శ్రమ్ కార్డులు తదితరాలపై అవగాహన కల్పించారు.

60 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా దుగ్గిరాల మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 51వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 60 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి ఏ జయ సత్య, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, తదితరులు పాల్గొన్నారు.

స్పందనకు 8 అర్జీలు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ : తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమానికి 8 అర్జీలు అందినట్లు తహసీల్దార్ సూర్యానారాయణ సింగ్ తెలిపారు. 1బి అడంగల్-4, పట్టాదార్ పాస్ పుస్తకం-1, సర్వే కొరకు -1, డ్రైనేజీ సమస్య-1, ఎలక్ట్రికల్ బిల్లు నియంత్రణ-1 అర్జీలు అందినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ ఆర్. శోభాచంద్ ఎంఈఓ 2 శ్రీనివాస్ రెడ్డి, లేబర్ ఆఫీసర్ వి. సాయి జ్యోతి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

బాలికలు విద్యతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలి

రోటరీ క్లబ్ ఆఫ్ త్రివేంద్రం సౌత్ రోటేరియన్ బి.పి.బిజు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

బాలికలు విద్యతోపాటు అన్ని రంగాలలో రాణించాలని రోటరీ క్లబ్ ఆఫ్ త్రివేంద్రం సౌత్ రోటీరియన్ బీ.పీ.బిజు అన్నారు. సోమవారం ఎంటిఎంసి పరిధి వడ్డేశ్వరం కృష్ణవేణి ఎగ్జిబిషన్ సొసైటీ పాలిటెక్నిక్ కాలేజీలో 'విద్య ద్వారా బాలికల సాధికారత' కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు పరుచూరి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. బి.పి.బిజు మాట్లాడుతూ కేవలం ఉద్యోగాల కోసం చదవడం కాకుండా తమ టాలెంటులను బయటకు వెలికి తీయాలని అన్నారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు. పరుచూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మూడు నాలుగు కిలోమీటర్ల దూరం నుండి చదువుకోడానికి వచ్చే బాలికలకు రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్ళు, పుస్తకాలు, స్టేషనరీ, మహిళలకు కుట్టు మిషన్లు, చిరువ్యాపారులకు తోపుడు బండ్లు అందజేశామన్నారు. 800 రోజుల్లో భారతదేశ వ్యాప్తంగా పర్యటించనున్న బి.పి.బిజు ను అభినందించారు. బిజు బైక్ పర్యటన సోమవారానికి 57వ రోజుకు చేరిందని ఇప్పటికే 9,000 మంది విద్యార్థులను కలిసి వారికి అవగాహన కల్పించాలని అన్నారు.బిజు దిగ్విజయంగా యాత్రను ముగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి కార్యదర్శి చంద్ర ఓబులారెడ్డి, ప్రాజెక్టు చైర్మన్ గొల్లవల్లి శ్రీలత, సభ్యులు రావూరి రమేష్ బాబు, శంకర్ శెట్టి రమేష్,ఆరిగ కూటి రవీంద్రారెడ్డి, తెనాలి అసిస్టెంట్ గవర్నర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.



వడ్డేశ్వరం జడ్‌పి హైస్కూలు పరిశీలన

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ పరిధిలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ హై స్కూల్ , బాలికల జూనియర్ కళాశాలను సోమవారం ఆంధ్రప్రదేశ్ విద్యా సంక్షేమ సంస్థ డైరెక్టర్ ఎం హుస్సేన్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా హుస్సేన్ రెడ్డి విద్యార్థులను బోధన సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సుబ్బారావు మాట్లాడుతూ తమ పాఠశాలలో అసంపూర్తిగా నిలిచిపోయిన తరగతి గదులను పూర్తిచేసి విద్యార్థులకు అసౌకర్యంగా లేకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని విద్య సంక్షేమ సంఘం డైరెక్టర్ హుస్సేన్ రెడ్డిని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి పాఠశాలకు రావలసిన నిధులు విడుదల చేసే విధంగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హుస్సేన్ రెడ్డి హామీ ఇచ్చారు.

బాపట్ల ఎంపీగా అవకాశం ఇవ్వండి

లోకేష్‌ను కలసిన ఆనందబాబు

ప్రజాశక్తి-మంగళగిరి :మంగళగిరి నియోజవర్గంలోని పెదవడ్లపూడి గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు శంగారపాటి ఆనంద బాబు బాపట్ల ఎంపీ సీటు కోసం టిడిపి అధినాయకత్వాన్ని కోరారు. సోమవారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను కలిసినట్లుగా ఆనందబాబు తెలిపారు. గత 40 సంవత్సరాల నుండి రాజకీయాల్లో ఉంటూ హైదరాబాదులో స్థిరపడిన ఆనందబాబు ప్రస్తుతం గుంటూరులో ఉంటూ బాపట్ల ఎంపీ సీటు కోసం టిడిపి తరపున పోటీ చేయడానికి దరఖాస్తు చేసుకున్నట్లుగా తెలిపారు.

హీరా ఇస్లామిక్ స్కూలుకు ఆర్కే చేయూత

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణంలోని బాపనయ్య నగర్‌లోని హీరా ఇస్లామిక్ స్కూల్ అభివృద్ధికి ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన సొంత నిధుల నుండి రూ. రెండు లక్షలు కేటాయించారు. సోమవారం స్కూలులో ఈ నగదును వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వరరావు, ఎండి ఇక్బాల్, ఎం సుధారాణి తదితరులు పాఠశాల ప్రిన్సిపల్ టి రామలక్ష్మికి అందజేశారు.

లోకేష్‌ను కలిసిన జనసేన నాయకులు

ప్రజాశక్తి - మంగళగిరి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి అయిన నారా లోకేష్‌ను సోమవారం ఉండవల్లి ఆయన నివాసంలో మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ చల్లపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో లోకేష్‌ని కలిశారు. ఈ సందర్భంగా చల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ లోకేష్ విజయానికి జనసేన పార్టీ నాయకులంతా కలిసి కృషి చేస్తామని, అందులో భాగంగానే కలవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు మునగపాటి వెంకట మారుతీరావు, షేక్ సుభాని, వాసా శ్రీనివాసరావు, జె వి సాంబశివరావు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న జెసి, డిఎంహెచ్ఒ తదితరులు

3వ తేదీన చిన్నారులకు పల్స్‌పోలియో

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో 0-5 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ మార్చి 3వ తేదిన పల్స్ పోలియో చుక్కలు వందశాతం వేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను కోరారు. సోమవారం కలక్టరేట్‌లో పల్స్ పోలియో కార్యక్రమంపై జేసీ రాజకుమారి అధ్యక్షతన జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. పోలియో రాకుండా ప్లిలలందరికీ పోలియో చుక్కలు వేయించాలన్నారు. మన దేశానికి ప్రక్కనున్న పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్ దేశాలలో పోలియో మహమ్మారి ఉండడంతో మన దేశంలో కుడా జాగ్రత్త చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా జిందాల్ పవర్ ప్రాజెక్ట్ ప్రాంతం సమీపంలో ర్యాట్ పిక్కర్స్ వున్నారని, తాడేపల్లిలోని ముగ్గురోడ్డు సాయిబాబా మందిరానికి ఎదురుగా వున్న ప్రాంతంలోని పిల్లలను గుర్తించి పోలియో చుక్కలు తప్పక అందించాలని తెలిపారు. జిల్లా వైద్య శాఖాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ 0-5 సంవత్సరాలలోపు పిల్లలు 2,12,027 మందికి పల్స్ పోలియో చుక్కలు వేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. ఇందుకుగాను 950 బూత్‌లను , 92 మొబైల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వ్యాగ్జినేటర్లు 3,612 మందిని, పోలియో చుక్కలు వేయడానికి 13,250 వైల్స్‌ను సిద్ధం చేసినట్లు చెప్పారు. మార్చి 3న పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి ఇంటింటికి వెళ్లి మరుసటి రోజు నుండి వేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పల్స్ పోలియోపై అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రచార పోస్టర్లను ఆవిష్కరించారు.కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఆర్‌విఆర్‌కు ఆవిష్కరణల్లో జాతీయ అవార్డు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు, అధ్యాపక బృందాన్ని అభినందిస్తున్న రాయపాటి గోపాల కృష్ణ, తదితరులు

బెంగుళూరులోని బిఎంఎస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ కళాశాలలో 'అన్వేషణ ప్రొటోటైప్ కాంపిటీషన్ 2024' పేరుతో నిర్వహించిన జాతీయస్థాయి పోటీల్లో ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి విద్యార్థులు 'అడసోర్షన్ అఫ్ టెక్స్‌టైల్ డైస్ యూసింగ్ బయో - ఆక్టివ్ ఫిల్టర్ బెడ్స్' అనే అంశంపై ప్రదర్శించిన నూతన ఆవిష్కరణకు ప్రథమ స్థానం లభించిందని కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ తెలిపారు. కెమికల్ విభాగం, మూడో సంవత్సరం విద్యార్థులు జి.మనోజ్, ఎస్.ఎస్ శ్రీనాగ్, పి.త్రివేణి, కె.త్రివేణి, సి.రాజశేఖర్, ఎమ్.ప్రసన్న 6గురు విద్యార్థులతో పర్యవేక్షకులుగా వున్న కళాశాల అధ్యాపక బందం డాక్టర్ కె.శోభా, డాక్టర్ జి.కవిత బందం నూతన ఆవిష్కరణ ప్రదర్శనలో పాల్గొన్నారని తెలిపారు. పోటీల్లో అవార్డుతోపాటు, రూ.1లక్ష నగదు పురస్కారం కూడా అందించారన్నారు. ఈ సందర్భంగా ఆయా విద్యార్థులు, అధ్యాపకులను కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్ తదితరులు శాలువాతో సత్కరించారు.

చలపతి ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ క్యాంపు ప్రారంభం

జొన్నలగడ్డలో అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు :లాంలోని చలపతి ఫార్మసీ కాలేజిలో ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ వారి సహకారంతో ఎన్ఎస్-ఎస్ విభాగం-2 వారి ఏడురోజుల స్పెషల్ క్యాంపు సోమవారం ప్రారంభం అయ్యింది. మొదటి రోజు 'మందులు, ప్రాథమిక తనిఖీ' అనే అంశంపై జొన్నలగడ్డ గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ క్యాంపు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు, ఏఎన్‌యు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.రవిశంకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 250 మంది విద్యార్థులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించినట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. అలాగే వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ప్రొఫెసర్ కె.యన్.రజినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

హిందూ కాలేజీలో ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్

ప్రజాశక్తి-గుంటూరు : స్థానిక హిందూ కాలేజి ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంప్‌లో భాగంగా సోమవారం గుంటూరు రూరల్ పరిధిలోని లక్ష్మీనరసింహపురంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఆచార్య నాగార్జునా యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి ఈ క్యాంప్‌ను సందర్శించి మాట్లాడుతూ ఇటువంటి క్యాంపులలో పాల్గొనటం ద్వారా గ్రామంలో సమస్యల పట్ల, ప్రజల పట్ల విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని, ఇది వారికి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ పి.వి.రాము మాట్లాడుతూ చిన్నతనం నుండే సమాజం కోసం పనిచేయాలన్న స్పృహతో విద్యార్థులు ఉండాలని, భావిజీవితానికి ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ప్రజలకు ప్లాస్టిక్ వల్ల దుష్ప్రభావాలు, మొక్కల ప్రాధాన్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి కోఆర్డినేటర్ సుశాంత్, నీరజ్, తనుశ్రీ, వాత్సల్య, అనిత, 50 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

స్పెషల్ క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులు

ఫిర్యాదులు రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలి

స్పందనకు 180 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (స్పందన) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్‌ఓ పెద్ది రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, స్వాతి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీకర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 180 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ప్రజల నుండి అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా, నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీ ఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న జాయింట్ కలెక్టర్

కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలి

తాడేపల్లిలోని ఎసిసి సిమెంట్ కంపెనీ భూములు అమ్మి కార్మికులకు వేతన బకాయిలు చెల్లించాలని హైకోర్టు, సెంట్రల్ లేబర్ ట్రిబ్యునల్ కోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ ది గుంటూరు జిల్లా తాడేపల్లి కృష్ణా సిమెంట్ కంపెనీ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.స్వీవెన్ కోరారు. ఈ మేరకు కార్మికులు స్పందనలో అర్జీ అందచేశారు. 1993లో కంపెనీ యాజమాన్యం అక్రమంగా లాకౌట్ వేసిందని, కార్మికులు హైకోర్టును, సెంట్రల్ లేబర్ ట్రిబ్యునల్ కోర్టును ఆశ్రయించంగా కంపెనీ భూములు అమ్మి కార్మికులకు వేతనాలు చెల్లించాలని కలెక్టర్‌కు ఉత్తర్వులు ఇచ్చారన్నారు. ఇప్పటికే 150 మంది కార్మికులు మానసిక ఆందోళనతో చనిపోయారని చెప్పారు. కావున ఇప్పటికైనా భూములు అమ్మి బకాయిలు చెల్లించాలన్నారు.

ప్రొటోకాల్ పాటించట్లేదని ఎంపిపి ఫిర్యాదు

మేడికొండూరు మండలంలో జరిగే ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలు, శిలాఫలకాల ఆవిష్కరణలు తదితర అంశాల్లో అధికారులు ప్రోటో కాల్ పాటించట్లేదని మేడికొండూరు ఎంపిపి మన్నవ స్వప్న ఫిర్యాదు చేశారు. పేరేచర్ల, కైలాసగిరిలో కొండపైకి వేసిన ఫుట్ రోడ్డు ప్రారంభోత్సవానికి తనను ఆహ్వానించినా, తన పేరు శిలాఫలకంలో లేదన్నారు. పొట్లపాడు సొసైటీ భవనం ప్రారంభోత్సవానికి ఆహ్వానించ లేదని, శిలాఫలకంలో తన పేరు కూడా లేదన్నారు. డోకిపర్రులోని ఎంపియుపి స్కూల్ శంకుస్థాపనకు పిలవలేదని, శిలాఫలకంలో పేరు లేదని తెలిపారు.అధికారులు ఉద్దేశపూర్వకంగానే ప్రోటోకాల్ పాటించట్లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. కావున బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిపి కోరారు.

ఉపాధి హామీ సిబ్బందికి గ్రేడ్స్ ఫిక్స్ చేయాలి

గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న సిఒలు అండ్ ఎఎలు, టిఎలకు గ్రేడ్స్ ఫిక్స్ చేసి, న్యాయం చేయాలని తదితర సమస్యలపై స్పందనలో అర్జీ అందజేశారు. గేడ్స్, కేడర్ ఫిక్స్ చేయటంలో అన్యాయం జరుగు తుందన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంజీఎన్ఆర్ ఇజిఎస్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు మాట్లాడుతూ 2010 పిఆర్‌సి ప్రకారం డిపిఒ గ్రేడ్స్‌లో ఫిక్స్ చేసి న్యాయం చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా తమకు కూడా పిఆర్‌సి అమలు చేయాలని కోరారు. ఈ పథకంలో అవుట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న సిబ్బందిని ఎఫ్‌టిలుగా కన్వర్ట్ చేయాలని, తమ

అపరిష్కరించని ఎడల సమ్మెలోకి వెళతామని స్పష్టం చేశారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.సాంబశివరావు, పి.చలపతిరావు, కె.అరుణ, తదితరులున్నారు.

స్పందనకు హాజరుకాని అధికారులకు షోకాజులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే స్పందనకి అధికారులు సకాలంలో హాజరు కాకుంటే శాఖపరమైన చర్యలు తీసుకుంటా మని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్‌హాల్లో నిర్వహించిన స్పందన, సమీక్షా సమావేశానికి హాజరుకాని ఎఈ పవన్, టిపిఎస్ రిజ్వానా, ఈ-1 రంగారెడ్డి, జి-4 మోహన్‌రావుకి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమీక్షా సమావేశంలో జగనన్న కాలనీలలో ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్లు, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణి, గత వారం స్పందనలో అందిన ఆర్జీల పరిష్కారంపై సమీక్షించి, కొన్ని విభాగాల అధికారులు ఫిర్యాదు పరిష్కారం కాకుండానే క్లోజ్ చేస్తున్నారని, ప్రజలు తిరిగి మరలా ఫిర్యాదు రీఓపెన్ చేస్తున్నారని, సదరు ఆర్జీలను విభాగాధిపతే స్వయంగా పరిశీలించి, పరిష్కరించాలని సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే చర్యలకు సిఫార్స్ చేయాలని ఆదేశించారు.అనంతరం ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పట్టణ ప్రణాళిక విభాగం 11, ఇంజినీరింగ్ విభాగం 5, రెవెన్యూ విభాగం 3, ప్రజారోగ్య విభాగం 5 ఉపా సెల్ విభాగం 7 ఫిర్యాదులు, మొత్తం 31 ఫిర్యాదులు అందాయి. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ డి.వెంకట లక్ష్మి, ఎస్ఈ సుందర్రామిరెడ్డి, మేనేజర్ శివన్నారాయణ తదితరులున్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న కమిషనర్

మిచౌంగ్ తుపాను నష్ట పరిహారం ఇప్పించండి

స్పందనలో సబ్ కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చిన రైతులు

ప్రజాశక్తి - తెనాలి

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో ప్రజల సమస్యల పరిష్కారం కోసం సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఆరు అర్జీలు దాఖలయ్యాయి. సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శికుల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రధానంగా గతేడాది డిసెంబర్ నెలలో ధాన్యం చేతికొస్తుందనగా మిచౌంగ్ తుఫాను ప్రభావంతో ఐదు రోజులపాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు రైతులు తీవ్రంగా నష్టపోయారని, అధికారులు పంట నష్టం అంచనాలను సేకరించారించి కూడా బహిర్గతం చేయలేదని, నేటికీ పరిహారం కూడా చెల్లించలేదని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి సారధ్యంలో సబ్ కలెక్టర్కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను సంబంధిత శాఖలకు పంపి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతుల విషయాన్ని కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. రైతుల అర్జీతో పాటు రెవెన్యూ పోలీస్ విభాగాలకు చెందిన సమస్యలపై రెండు, మున్సిపాలిటీకి సంబంధించి నాలుగు అర్జీలు వచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో తెలుగు రైతు నాయకులు ఈదర పూర్ణచంద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతులు, రైతు సంఘం నాయకులు